కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 19, ఆగస్టు 2026 16 పేజీలు



అభివృద్ధి పనులకు శ్రీకారం

20, 21వ డివిజన్లలో డ్రైన్లు, సీసీ రోడ్లకు శంకుస్థాపన

16వ డివిజన్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులకు ప్రారంభం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరంలో మౌలిక వసతుల కల్పనకు మరో ముందడుగు పడింది. ప్రజలకు అవసరమైన సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించిన నగరపాలక సంస్థ.. వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 20, 21వ డివిజన్లలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న పైప్‌డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్, మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.

2లో



ఎస్సీ రుణాల ఎంపిక
వేగవంతం చేయాలి

297 మంది లక్ష్యం.. 192 మంది ఎంపిక... 117 మందికి బ్యాంకు ఖాతాలు..

మిగిలిన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

వసతిగృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం ఎస్సీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్, పీఎం అజయ్ పథకం, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, సంక్షేమ వసతిగృహాల నిర్వహణ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు.



16లో

ఉత్తమ అధికారుల ఎంపికలో
అవకతవకలు

కొందరి ఉద్యోగులకు దక్కని గౌరవం.. ఉత్సాహంగా పని చేసే ఉద్యోగులకు మొండి చేయి

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

అసహనం వ్యక్తం చేస్తున్న పలువురు ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వం ఉద్యోగుల పనితీరు నిదర్శనానికి గుర్తుగా ఇచ్చే అవార్డులు, ప్రశంస పత్రాలు, విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసే వారిని పక్కన పెట్టి సక్రమంగా విధులు నిర్వహించని ఉద్యోగులకు అవార్డులు ప్రశంస పాత్రలు ఇవ్వడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 80 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన జాతీయ పథకావిష్కరణలో ముఖ్య అతిథిగా రాష్ట్రమంత్రి అజారుద్దీన్ పాల్గొన్నారు.

సీజ్ చేశారు.. వదిలేశారు..!

లింగంపల్లిలో అక్రమ ఇసుక డంపులపై చర్యలేవీ?

కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినా కదలని అధికార యంత్రాంగం

నాలుగు రోజులుగా అక్కడే.. సీజ్ చేసిన ఇసుక నిల్వలు

వేములవాడ రూరల్, ప్రభాతవార్త: అక్రమ ఇసుక డంపులపై మైనింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు.. డంపులను సీజ్ చేశారు. అక్కడితో కథ ముగిసిందా? సీజ్ చేసి నాలుగు రోజులు గడుస్తున్నా తదుపరి చర్యలు లేకపోవడంపై లింగంపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.



నేరాల కట్టడికి పకడ్బందీ వ్యూహం

శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు.. బాధితులకు సత్వర న్యాయం

సైబర్ మోసాల్లో నగదు రికవరీపై ప్రత్యేక దృష్టి

సీఈఐఆర్ ద్వారా పోయిన మొబైళ్లను త్వరగా రికవరీ చేయాలి

15 కేసుల్లో శిక్షలు పడేలా కృషి చేసిన పిపిలకు సీపీ అభినందన

2లో

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నేరాల నియంత్రణతో పాటు కేసుల దర్యాప్తులో నాణ్యత పెంచి బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయా లని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. నేరం జరిగిన వెంటనే శాస్త్రీయ ఆధారాలను సేకరించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు.

ఎస్సీ రుణాల ఎంపిక వేగవంతం చేయాలి

297 మంది లక్ష్యం.. 192 మంది ఎంపిక

117 మందికి బ్యాంకు ఖాతాలు..

మిగిలిన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

వసతిగృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ఎస్సీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్, పీఎం అజయ్ పథకం, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, సంక్షేమ వసతిగృహాల నిర్వహణ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు.

లక్ష్యాలు చేరాలి

ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల ఎంపికను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాకు నిర్దేశించిన 297 మంది లబ్ధిదారుల లక్ష్యానికి ఇప్పటివరకు 192 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో 117 మందికి బ్యాంకు ఖాతాలు తెరిచినట్లు పేర్కొన్నారు. మిగిలిన లబ్ధిదారుల ఖాతాల ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సబ్సిడీ క్లెయిమ్‌లలో జాప్యం లేకుండా బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

రైతులకు బోర్లు

పీఎం అజయ్ పథకం కింద ఎస్సీ రైతులకు మంజూరైన బోర్‌వెల్స్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన రైతులకు పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలని సూచించారు.



ప్రతి విద్యార్థికీ స్కాలర్‌షిప్

ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు అర్హులైన విద్యార్థులందరూ గడువులోగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్క విద్యార్థి కూడా స్కాలర్‌షిప్‌కు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టళ్లలో అవసరమైన మరమ్మతులను వెంటనే పూర్తి చేయడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థులకు అవసర మైన మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు నాణ్యమైన డైట్ అందించాలని సూచించారు. విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేకుండా అర్హులకు ప్రయోజనాలు అందేలా శాఖల మధ్య సమన్వయం పెంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రవణ్‌కుమార్, డీఎస్‌సీడీవో రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సీజ్ చేశారు.. వదిలేశారు!

లింగంపల్లిలో అక్రమ ఇసుక డంపులపై చర్యలేవీ?

కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినా కదలని అధికార యంత్రాంగం

నాలుగు రోజులుగా అక్కడే.. సీజ్ చేసిన ఇసుక నిల్వలు

వేములవాడ రూరల్, ప్రభాతవార్త: అక్రమ ఇసుక డంపులపై మైనింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు.. డంపులను సీజ్ చేశారు. అక్కడితో కథ ముగిసిందా? సీజ్ చేసి నాలుగు రోజులు గడుస్తున్నా తదుపరి చర్యలు లేకపోవడంపై లింగంపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

సీజ్ చేసినా.. అక్కడే ఇసుక

వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా ఇసుక నిల్వలు ఏర్పాటు చేసినట్లు వచ్చిన సమాచారంతో మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించి ఇసుక డంపులను సీజ్ చేశారు. అయితే సీజ్ చేసి నాలుగు రోజులు గడుస్తున్నా ఆ ఇసుకను అక్కడి నుంచి తరలించకపోవడం, సంబంధిత వ్యక్తులపై తదుపరి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

అక్రమ ఇసుక డంపుల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. దీంతో అధికారుల చర్యలు కేవలం సీజ్‌కే పరిమితమయ్యాయా? అని ప్రశ్నిస్తున్నారు.

మళ్లీ తరలించే అవకాశం?

సీజ్ చేసిన ఇసుక డంపులు ప్రస్తుతం అక్కడే ఉండటంతో వాటిని మళ్లీ అక్రమంగా తరలించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక నిల్వలకు అనుమతులు ఉన్నాయా? రవాణాకు సంబంధించిన వివరాలు ఏమిటి? నిబంధనలు ఉల్లంఘించారా? అనే అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

సీజ్ చేసిన తర్వాత కూడా చర్యలు ముందుకు సాగకపోవడంపై గ్రామస్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి లింగంపల్లిలోని ఇసుక డంపుల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు. అక్రమంగా ఇసుక నిల్వలు, రవాణాకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సీజ్ చేసిన ఇసుకను నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నేరాల కట్టడికి పకడ్బందీ వ్యూహం

శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు..

బాధితులకు సత్వర న్యాయం

సైబర్ మోసాల్లో నగదు రికవరీపై ప్రత్యేక దృష్టి

సీఈఐఆర్ ద్వారా పోయిన మొబైళ్లను త్వరగా రికవరీ చేయాలి

15 కేసుల్లో శిక్షలు పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు సీపీ అభినందన

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నేరాల నియంత్రణతో పాటు కేసుల దర్యాప్తులో నాణ్యత పెంచి బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. నేరం జరిగిన వెంటనే శాస్త్రీయ ఆధారాలను సేకరించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ గౌష్ ఆలం అధ్యక్షతన జూలై నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, కోర్టు విచారణలో ఉన్న కేసుల పరిస్థితి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సీపీ అధికారులతో సమీక్షించారు.

కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి

కేసు నమోదు చేసిన వెంటనే దర్యాప్తును వేగవంతం చేసి పక్కా ఆధారాలతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. కోర్టు విచారణలో ఉన్న కేసులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రాసిక్యూషన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కేసులను బలంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. నేరస్తులకు శిక్షలు పడే శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సీపీ సూచించారు. బాధితులకు అండగా నిలుస్తూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, సున్నితమైన కేసుల్లో దర్యాప్తును ప్రత్యేక పర్యవేక్షణలో కొనసాగించాలని ఆదేశించారు. ప్రజల్లో భద్రతా భావం పెంపొందించేలా పోలీసుల గస్తీ, నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం

రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీపీ గౌష్ ఆలం ఆదేశించారు. సైబర్ మోసానికి గురైన బాధితులు వెంటనే ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించడంతో పాటు.. మోసపోయిన నగదును వీలైనంత త్వరగా రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు.అదేవిధంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి వేగంగా స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొబైల్ ఫోన్ల రికవరీలో మంచి ఫలితాలు సాధించేలా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



అభివృద్ధి పనులకు శ్రీకారం

20, 21వ డివిజన్లలో డ్రైన్లు, సీసీ రోడ్లకు శంకుస్థాపన

16వ డివిజన్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులకు ప్రారంభం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరంలో మౌలిక వసతుల కల్పనకు మరో ముందడుగు పడింది. ప్రజలకు అవసరమైన సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించిన నగరపాలక సంస్థ.. వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 20, 21వ డివిజన్లలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న పైప్‌డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్, మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా పైప్‌డ్రైన్ల నిర్మాణంతో వ్యవస్థను మెరుగుపరుస్తున్నామన్నారు. అదే సమయంలో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఇంటింటికీ మెరుగైన నీటి సరఫరా

16వ డివిజన్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. కొత్త పైప్‌లైన్ నిర్మాణంతో డివిజన్‌లో తాగునీటి సరఫరా మరింత మెరుగు పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నీరు, డ్రైనేజీ, రహదారుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.

నాణ్యతపై రాజీ వద్దు

ప్రారంభించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. పనుల కారణంగా స్థానిక ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపటాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు శాశ్వతంగా నిలిచేలా నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్‌రెడ్డి, బండ రమణారెడ్డి, వంగల పవన్, బండారి వేణు, బోయినపల్లి ప్రవీణ్‌రావు, గాజా రామశివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, ఆయా డివిజన్ల ప్రజలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై నిరంతరం నిఘా కొనసాగించాలని సీపీ పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం సేకరించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, యువత ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.

15 కేసుల్లో శిక్షలు.. ప్రాసిక్యూటర్లకు ప్రశంస

జూలై నెలలో 15 ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు నుంచి 18 నెలల వరకు శిక్షలు పడేలా సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సీపీ అభినందించారు. కేసుల పురోగతిలో కీలకంగా వ్యవహరించిన డి. శరత్ 6 కేసులు, ఎం. ప్రతాప్ 5 కేసులు, ఎ. రంజిత్‌కుమార్ 2 కేసులు, జి. వీరస్వామి 2 కేసులు, గాయత్రి ఒక కేసులో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేశారు. వీరికి సీపీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.నేర నియంత్రణలో పోలీసుల కృషితో పాటు దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బంది మధ్య సమన్వయం కీలకమని సీపీ పేర్కొన్నారు. ప్రతి కేసును బాధ్యతగా తీసుకుని న్యాయస్థానాల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని సూచించారు.సమావేశంలో అదనపు డీసీపీ వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. కృష్ణమూర్తి, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ప్రాసిక్యూషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం పీహెచ్‌సీ పనులు వేగవంతం చేయాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

గన్నేరువరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భవనంలోని అన్ని గదులను పరిశీలించి, నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వైద్య మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గన్నేరువరం మండల ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్మిస్తున్న నూతన పీహెచ్‌సీ భవనాన్ని అన్ని సౌకర్యాలతో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.పీహెచ్‌సీ



అందుబాటులోకి వస్తే మండల ప్రజలకు స్థానికంగానే మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వైద్యులు, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఎమ్మెల్యే వెంట జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రాజగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి కృష్ణ, కొమ్మెర రవీందర్ రెడ్డి, పరిపూర్ణచారి, తిరుపతి ఉన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు మండల గౌడ సంఘం గుడాల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి గౌడ సంఘ నేతలు,మండల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని శ్రీనివాసరెడ్డి, మానకొండూర్ సొసైటీ చైర్మన్ మాజీ నాగిశెట్టి రాజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్యాల రాములు,సుధగోని వీరస్వామి గౌడ్, తాళ్లపల్లి వరశురాములు గౌడ్, రేవల్లి రాజలింగం, దూలం వీరస్వామి, చలగంటి ఓదెలు, మండల గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సర్వాయి పోరాటం స్ఫూర్తిదాయకం

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సర్వాయి పాపన్న 376 వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రవుల్ దేశాయ్, అధికారులు, బీసీ, గౌడ సంక్షేమ సంఘం నాయకులు సర్వాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్మికులకు ఎక్స్ గ్రేషియా, కాటమయ్య రక్షణ కిట్లు అందిస్తున్నట్లు వివరించారు. సంఘం నాయకులతో మాట్లాడుతూ..ఎలాంటి సమస్యలున్నా.. తమ దృష్టికి తీసుకొస్తే.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ఐక్యం గా పని చేస్తూ.. నియోజక వర్గాల వారీగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.చదువు, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. తమ సంఘంలో బాలికల చదువుకు పెద్దపీట వేసి వారు ఉన్నత స్థానాల్లో నిలిచేలా కృషి చేయాలన్నారు.ఎక్సైజ్ శాఖ సమన్వయంతో జిల్లాలోని 3412 మంది కల్లుగీత కార్మికులకు (అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కరీంనగర్ 463, మానకొండూర్ 933, చొప్పదండి 975, హుజూరాబాద్ 1041) కాటమయ్య సేఫ్టీ కిట్లు అందించినట్లు పేర్కొన్నారు. నగరపాలిక కమిషనర్ ప్రవుల్ దేశాయ్ మాట్లాడుతూ.. జనగాం జిల్లాలో ఆయన నిర్మించిన కోట ఇప్పటికీ బ్రహ్మాండంగా ఉందన్నారు. ఆ మహనీయుడు ఆశయాలను, జీవన విధానం , దూరదృష్టి నేటి తరానికి తెలియజేయాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాపన్నలాంటి వీరులు అన్ని వర్గాలకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పడాల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ-టీఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలి

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బూట్ల రాజమల్లయ్య

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్‌టీయూ-టీఎస్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బూట్ల రాజమల్లయ్య పిలుపునిచ్చారు. 2026 సంవత్సరం పీఆర్‌టీయూ-టీఎస్ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి, రాంసాగర్, కోనాపూర్, తిర్మలాపూర్ గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుంచి సంఘం ప్రాథమిక సభ్యత్వాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా రాజమల్లయ్య మాట్లాడుతూ విద్యారంగంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం మహాధర్నాకు పిలుపునిచ్చిందన్నారు. ముఖ్యంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించడం, డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయడం, పీఆర్సీని అమలు చేయడం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావాలంటే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముల్క శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టి. అంజయ్య, జిల్లా సంఘ బాధ్యులు నాంపల్లి రాజేశం, రాజయ్య, సదయ్య, సుదర్శన్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

అంబాలలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ

గాయాలతో ఆస్పత్రికి తరలింపు

కమలాపూర్: ప్రభాతవార్త:అంబాల గ్రామంలో రెండు సంవత్సరాలుగా నడుస్తున్న కుటుంబ పంచాయతీ విషయంలో ఇరువర్గాల మధ్య ఈరోజు ఘర్షణ చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన బండవరం శ్రీనివాస్ అయ్య, కుమారుడు, కోడలికి సంబంధించిన కుటుంబ వివాదం గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. ఈ విషయంలో మంగళవారం ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఇరువైపులా కొందరు గాయపడ్డారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ విషయంపై కమలాపూర్ సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ "ఇరువర్గాల నుండి ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతాము. పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తాము" అని అన్నారు.

వర్షాల కారణంగా మంత్రి పర్యటన వాయిదా

19న రామగుండంలో జరగాల్సిన కార్యక్రమాలు రద్దు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీకి బ్రేక్

రామగుండం ఏ పవర్‌హౌస్ వద్ద కార్యక్రమం వాయిదా

తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడి

గోదావరిఖని ,ప్రభాతవార్త:భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి రామగుండం పర్యటన వాయిదా పడింది. దీంతో బుధవారం (19న) రామగుండం ఏ పవర్‌హౌస్ (రైల్వే ఫ్లైఓవర్) వద్ద నిర్వహించాల్సిన కార్యక్రమాలు రద్దయ్యాయి.సాయంత్రం ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీతో పాటు ఇతర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో మంత్రి పర్యటన వాయిదా పడింది. ఈ నేపథ్యంలో 19న జరగాల్సిన కార్యక్రమాలను కూడా రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు కోరారు. రద్దయిన కార్యక్రమాలను తిరిగి ఎప్పుడు నిర్వహించేది తదుపరి తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు.

పోస్టల్ శాఖ పండుగ ఆఫర్‌లు

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త :

పండుగ వేడుకల దృష్ట్యా, తెలంగాణ పోస్టల్ సర్కిల్ ప్రత్యేక ఉత్పత్తులు, సేవలను అందుబాటులోకి తెచ్చింది. రక్షా బంధన్ సందర్భంగా ప్రియమైన వారికి రాఖీలను సురక్షితంగా పంపడానికి ఎంపిక చేసిన పోస్టాఫీసులలో ప్రత్యేక రాఖీ పోస్ట్ కవర్‌లు అందుబాటులో ఉంచబడ్డాయని పోస్టల్ అధికారులు వెల్లడించారు. ఒక్కో కవర్ ధర పదిహేను రూపాయలుగా నిర్ణయించారు. ఆగస్టు 12 నుండి పోస్టల్ నెట్‌వర్క్ అంతటా రాఖీ మెయిల్ కోసం స్పీడ్ పోస్ట్ ఛార్జీలపై పది శాతం రాయితీని కూడా అందిస్తున్నారు. ఈ పండుగ సేవలను పొందడానికి ప్రజలు తమ సమీపంలోని పోస్టాఫీసును సందర్శించాలని సూచించారు. ఈ సేవల గురించి పూర్తి వివరాలకు పోస్టల్ శాఖఅధికారిక వెబ్సైట్ ను గాని, సమీపంలోని పోస్ట్ ఆఫీస్ ను గాని సంప్రదించాలని సూచించారు.

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ప్రారంభోత్సవం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరి ఫైయర్‌ను మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ, పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన,సురక్షితమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతోనే గ్రామ పంచాయతీ తరఫున ఈ వితరణ చేపట్టినట్లు తెలిపారు.పాఠశాలకు సురక్షితమైన నీటి సౌకర్యాన్ని కల్పిం చినందుకు గాను హెడ్మాస్టర్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు గ్రామ సర్పంచ్‌కు, పంచాయతీ పాలకవర్గానికి,కార్యదర్శికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు,స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కలికోట సూరమ్మ ప్రాజెక్టుకు మరో రూ.35.50 కోట్లు

– మూడు విడతల్లో రూ.80 కోట్ల నిధులు మంజూరు.. రైతుల్లో హర్షం

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి, కథలాపూర్, భీమారం మండలాల రైతుల సాగునీటి అవసరాలకు కీలకమైన కలికోట సూరమ్మ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి భారీగా నిధులు మంజూరు చేసింది. కుడి, ఎడమ కాలువల భూసేకరణకు మూడో విడతగా రూ.35.50 కోట్లను విడుదల చేసింది. దీంతో మూడు విడతల్లో కలిపి ఇప్పటివరకు రూ.80 కోట్ల నిధులు మంజూరయ్యాయి. తాజాగా విడుదలైన నిధులు జగిత్యాల జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ అయినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో రూ.10 కోట్లు, రెండో విడతలో రూ.34.50 కోట్లు, తాజాగా మూడో విడతలో రూ.35.50 కోట్లు విడుదలయ్యాయి.కాలువల భూసేకరణకు అవసరమైన నిధులను దశలవారీగా సమకూర్చడంతో ప్రాజెక్టు పనులు మరింత వేగం పుంజుకున్నాయి. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తికి గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో 37 నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాజెక్టు పూర్తికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమాలు చేపట్టారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాజెక్టును సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం హామీ మేరకు ప్రాజెక్టుకు ప్రాధాన్యత కల్పిస్తూ నిధులు విడుదల చేస్తోంది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ప్రాజెక్టు పూర్తయితే మేడిపల్లి, కథలాపూర్, భీమారం మండలాల్లోని వేలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వరుసగా నిధులు మంజూరు చేస్తుండటంపై ఆయా మండలాల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కి చూపు మందగించింది

కోరుట్ల,ప్రభాతవార్త:



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి చూపు మందగించిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు చూపించి ఉచిత ఆపరేషన్ చేయిస్తామని రండిని కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు అంటే ఎవరో తెలవదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో తనవంతు పాత్ర పోషిస్తూ ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ఎప్పుడు ప్రజల మధ్యనే ఉండే వ్యక్తి జువ్వాడి కృష్ణారావు అలాంటి వ్యక్తి ఎవరో తెలియదని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు తనయులు ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు అంటే కోరుట్ల నియోజకవర్గంలో తెలియని వ్యక్తి లేరని అలాంటి వ్యక్తి ఎవరో తెలియదని,ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం సమంజసం కాదని కోరుట్ల పట్టణంలో జువ్వాడి కృష్ణారావు కు సొంత ఇల్లు కూడా ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే సంజయ్ మర్చిపోయి మాట్లాడుతున్నారని ఆయన ఓటు కూడా కోరుట్ల నియోజకవర్గంలోనే ఉన్నదన్న విషయాన్ని గమనించాలని సూచించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన అప్పుల రాష్ట్రంగా మార్చింది కల్వకుంట్ల కుటుంబమేనన్నారు. కాసుల కమిషన్ల కోసం కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి కోట్ల రూపాయలు దండుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దొంగ హామీలు దొంగ బాండ్ పేపర్లతో ప్రజలను నమ్మించి గెలిచిన మీరా మచ్చలేని నాయకుడైన జువ్వాడి కృష్ణారావు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కి లేదన్నారు.ఈ సమావేశంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కిసాన్, సెల్ నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్, నాయకులు సురేష్, నర్సా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నషాముక్త్ భారత్ పై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం, కల్లూరు కోరుట్ల సెంటర్ నిర్వాహకురాలు బ్రహ్మకుమారి రాజేశ్వరి, బికే రేఖ, బికే మధు లు విద్యార్థులు, అధ్యాపకులతో నషాముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లేదా ఒత్తిడిలోనైనా ఎలాంటి మత్తు పదార్థాలు ఉపయోగించమని, సమాజంలో వ్యసనాలు నిర్మూలించడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. భారత ప్రభుత్వం చట్టాలను గౌరవిస్తూ తప్పకుండా వాటిని పాటిస్తూ తమ పరిసరాలను పరిశుభ్రంగా వ్యసన రహితంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, సహ ఆచార్యులు జుంబర్తి శంకరయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పొరుమల్లలో ప్రత్యామ్నాయ పంటల సాగు క్షేత్ర సందర్శన

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని పొరుమల్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమాన్నీ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ మాట్లాడుతూ గ్రామంలో వరికి బదులుగా పొలాలలోపండిస్తున్న సరుగుడు, మొక్కజొన్న, ఆయిల్ ఫామ్, అనుముల పంటలను వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా రాష్ట్ర అధికారులు వీక్షించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఓ టెక్నికల్ శ్రీనివాస్ , ఎంఏఓ మెడిపల్లి ఎండి షాహిద్ అలీ, ఏ ఈ ఓ పొరుమల్ల గంగాలక్ష్మి, గ్రామ సర్పంచ్ గుయ్య అంజయ్య, రైతులు మండే మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, జైపాల్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



ఎంపీ బండి సంజయ్ ని కలిసిన కథలాపూర్ బిజెపి నాయకులు

కథలాపూర్(ప్రభాతవార్త):



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలిసి సమస్యలు విన్నవించారు, కథలాపూర్ మండల అభివృద్ధి కొరకై ఎంపీ నిధులు ఇవ్వాలని కోరగా బండి సంజయ్ సానుకూలంగా స్పందించారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు, మండల శాఖ తరుపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు మల్యాల మారుతి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు బద్రి సత్యం,కథలాపూర్ మహేష్, తెడ్డు మహేష్ ఉన్నారు.

టీజీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక పుణ్యక్షేత్ర యాత్ర

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో ఆధ్వర్యంలో 3 రోజుల ప్రత్యేక పుణ్యక్షేత్ర యాత్రను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ ప్రత్యేక యాత్రలో భాగంగా బీదర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, గాణుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి, కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, పండరిపూర్ శ్రీ పాండురంగ స్వామి, తూల్జాపూర్ శ్రీతుల్జాభవాని అమ్మవారి పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకునే అవకాశం కల్పించామని, శనివారం రాత్రి కోరుట్ల నుండి బయలుదేరి, మంగళవారం రాత్రి తిరిగి చేరుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. యాత్రికుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడంతో పాటు, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి టిఫిన్ సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పవిత్ర పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని కోరుతున్నామన్నారు.

బాలికలకు హెచ్పివి టీకాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని కల్లూరు రోడ్డు లో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్యాన్సర్ వ్యాధి తో కాకుండా హెచ్పివి మంగళవారం వేశారు. పాఠశాలలో చదువుతున్న 9, 10 తరగతి బాలికలకు ఏ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీలకు గర్భాశయ క్యాన్సర్ సోకకుండా ముందస్తుగా ప్రభుత్వం ఈ టీకా తీసుకువచ్చిందన్నారు. 14 15 సంవత్సరాల బాలికలంతా ఈ టీకాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగుల నరేశం, సూపర్వైజర్లు ధనుంజయ్, భూషణ్, ఎంఎల్ హెచ్పి సబిత, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, శిరీష, మధులత, ఆశా వర్కర్లు అన్నపూర్ణ, జ్యోతి, శారద, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యం

1 లక్ష టన్నుల గోదాంలే లక్ష్యం

రూ.280 కోట్ల అభివృద్ధికి శ్రీకారం

55 వేల టన్నుల గోదాంలకు మంజూరు

గర్రెపల్లి-పెగడపల్లి రోడ్డుకు రూ.100 కోట్లు

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



సుల్తానాబాద్, ప్రభాతవార్త: రైతుల ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. నియోజకవర్గంలో రైతుల అవసరాలకు అనుగుణంగా భారీగా గోదాంల నిర్మాణం చేపడుతున్నామని, భవిష్యత్‌లో 1 లక్ష మెట్రిక్ టన్నుల సామర్థం కలిగిన గోదాంలను నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం, పూసాల, గర్రెపల్లి గ్రామాల్లో జరగనున్న మంత్రుల పర్యటన ఏర్పాట్లను మంగళవారం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి విజయరమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సుమారు రూ.280 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.

55 వేల టన్నుల గోదాంలకు మంజూరు

గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో కేవలం 8 వేల మెట్రిక్ టన్నుల గోదాంలను మాత్రమే నిర్మించిందని విజయరమణారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 55 వేల మెట్రిక్ టన్నుల గోదాంల నిర్మాణానికి మంజూరు పొందామని చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ గోదాంలను నిర్మించే ఆలోచన కూడా ఉందన్నారు. ఇవి రైతుల అవసరాలు తీర్చడంతో పాటు ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.

రూ.100 కోట్లతో రహదారి

గర్రెపల్లి-పెగడపల్లి రహదారికి రూ.100 కోట్లతో బీటీ రోడ్డు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ రహదారి నియోజకవర్గ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. సుల్తానాబాద్-పెద్దాపూర్ రహదారితో పాటు వివిధ మండలాల్లో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు కూడా మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పర్యటనను విజయవంతం చేయాలి

మంత్రుల పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని విజయరమణారావు కోరారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



బహుజన వీరుడు, విప్లవ పోరాట యోధుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి ఉత్సవాలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్వాయి పాపన్న విగ్రహానికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త వినీత, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ పాల్గొన్ని,మాట్లాడుత,మొగల్ సామ్రాజ్య విస్తరణను ఎదిరించి, బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించి తన సమర్థత, వీరత్వంతో కోటలను నిర్మించి పాలన సాగించిన ఆయన చరిత్ర అందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు. బహుజనుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమైనదని,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ విగ్రహాన్ని మండల కేంద్రంలో ప్రతిష్ఠించుకుని, ఆయన జయంతిని జరుపుకోవడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్, నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, చిగురు మామిడి మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం గౌడ్, దొంత కర్ణాకర్ తాళ్లపల్లి రాములు గౌడ్ బుర్ర సదానందం, బండారుపెల్లి వెంకటేష్, పచ్చిమట్ల ఎల్లయ్య, నోముల పర్స రాములు, బూరుగు రాజమోళి గౌడ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గీత కార్మిక సంఘం నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధించాలి

-కలెక్టరేట్‌లో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమానత్వం కోసం, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన చారిత్రక యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్, అసాధారణ ధైర్య సాహసాలతో గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని ప్రజారంజక పరిపాలన అందించిన గొప్ప చరిత్ర ఆయనదన్నారు.ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తుచేసుకునేలా ప్రభుత్వం ఏటా అధికారికంగా జయంతిని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. బీసీ సంఘాల నాయకులు కోరిన విధంగా రాబోయే రోజుల్లో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మరింత విస్తృతంగా మండల మరియు గ్రామ స్థాయిలలో కూడా అధికారికంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్‌తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి, పలువురు జిల్లా అధికారులు మరియు వివిధ సంఘాల బీసీ నాయకులు పాల్గొని పాపన్న గౌడ్‌కు నివాళులు అర్పించారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ విద్యమండలి హైదరాబాద్ ఆదేశానుసారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాయ్స్)లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన తెలిపారు. పెద్దపల్లిలో మంగళవారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ సిలబస్‌లోని మార్పులపై అవగాహన కల్పిస్తున్నామని, మూడవ విడతలో కామర్స్, జూవాలజీ సబ్జెక్టులపై ఆగస్టు 18 మరియు ఆగస్టు 19 తేదీలలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో 28 మందితో శిక్షణా కార్యక్రమం ప్రారంభం కావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన హాజరుకాగా, కోర్స్ డైరెక్టర్ బి. రవీందర్ రెడ్డి, డీఏఎంఓ శంకరయ్య, రాయకల్ ప్రిన్సిపాల్ ఎస్. నిర్మల, పెద్దపల్లి బాయ్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కారణంగా మంత్రి పర్యటన వాయిదా

19న రామగుండంలో జరగాల్సిన కార్యక్రమాలు రద్దు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీకి బ్రేక్

రామగుండం ఏ పవర్‌హౌస్ వద్ద కార్యక్రమం వాయిదా

గోదావరిఖని ,ప్రభాతవార్త:భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి రామగుండం పర్యటన వాయిదా పడింది. దీంతో బుధవారం (19న) రామగుండం ఏ పవర్‌హౌస్ (రైల్వే ఫ్లైఓవర్) వద్ద నిర్వహించాల్సిన కార్యక్రమాలు రద్దయ్యాయి.సాయంత్రం ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీతో పాటు ఇతర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో మంత్రి పర్యటన వాయిదా పడింది. ఈ నేపథ్యంలో 19న జరగాల్సిన కార్యక్రమాలను కూడా రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు కోరారు. రద్దయిన కార్యక్రమాలను తిరిగి ఎప్పుడు నిర్వహించేది తదుపరి తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు.

సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు

నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్

హైదరాబాద్ కు తరలి వెళ్లిన గౌడ నేతలు..

మానకొండూర్, ప్రభాతవార్త : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ప్రముఖ ప్రజా వీరుడు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధైర్యవంతుడైన యోధుడని మానకొండూరు నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలోని వివిధ గ్రామాల గౌడ సంఘం నేతలు మంగళవారం తాళ్ల పెళ్లి సంపత్ గౌడ్, బండి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. హైదరాబాదులో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహిష్కరణ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుండి గౌడ నేతలు పాల్గొని విజయవంతం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ కు మానకొండూరు నుండి ఆర్టీసీ బస్సులో వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘ మండల అధ్యక్షుడు గుడాల మహేందర్ గౌడ్, మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, రావుల పెద్దరవి, ఏగోలపు శ్రీనివాస్ గౌడ్, మండల గౌడ నాయకులు ఉన్నారు.



కోర్టు డ్యూటీ ఆఫీసర్ నాగని రాజేందర్‌కు ఉత్తమ అవార్డు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త :



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ (హెచ్.సి. 2325) నాగని రాజేందర్ ఉత్తమ సీడీఓ అవార్డును అందుకున్నారు. కేసుల విచారణలో ప్రతిభ కనబరిచి, దోషులకు శిక్షలు పడేలా కీలక పాత్ర పోషించినందుకు గాను కరీంనగర్ సీపీ గౌష్ ఆలం చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.సంచలనం సృష్టించిన చామనపల్లి మర్డర్ కేసులో 15 మంది నిందితులకు జీవిత ఖైదు పడటంలోనూ, దుర్షేడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో బాధ్యుడైన ఆర్టీసీ డ్రైవర్‌కు 5 సంవత్సరాల జైలు శిక్ష పడేలా కోర్టు సాక్ష్యాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టడంలో రాజేందర్ కీలక పాత్ర పోషించారు. ఈ సంవత్సరంలో ఈ రెండు ప్రధాన కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా కృషి చేసినందుకు ఆయనకు ఈ "బెస్ట్ సీడీఓ" అవార్డు లభించింది.కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపి బాధితులకు న్యాయం జరిగేలా శ్రమించిన రాజేందర్‌ను సీపీ గౌష్ ఆలం,సి సి ఆర్బీ ఏ సి పి శ్రీనివాస్ జి ,తోటి అధికారులు ప్రత్యేకంగా అభినందించారు

కాంట్రాక్టు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ బోధనా సిబ్బంది పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి ఈ నెల 24న వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 2027 మార్చి 31 వరకు ఈ నియమకాలు కొనసాగుతాయి. మొత్తం 69 ఖాళీలలో 11 ప్రొఫెసర్, 29 అసోసియేట్ ప్రొఫెసర్, 29 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఉన్నాయి.అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 24న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు నేరుగా హాజరుకావచ్చని సూచించారు. మరిన్ని వివరాల కోసం,డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. జిఎమ్‌సిజగిత్యాల.కామ్ లేదా జగిత్యాల.తెలంగాణ.గోవ్.ఇన్ సందర్శించ చవచ్చని తెలిపారు.

ఎంఆర్పీఎస్ జాతీయ మహాసభ విజయవంతానికి కృషి

– ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు దూమల గంగారం, చెట్టుపెల్లి లక్ష్మణ్

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

ఎంఆర్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో సెప్టెంబర్ 9న వరంగల్ లో జరిగే జాతీయ మహాసభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు గంగారాం, లక్ష్మణ్ లు పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, అధ్యక్షతన మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో మాదిగ సంఘ పెద్ద మనుషులు,సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ,కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. "పద్మశ్రీ" మందకృష్ణ మాదిగ సమాజంలో ప్రతి పేద కుటుంబానికి ఉప యోగపడే విధంగా ఎన్నో పోరాటాలు చేసి సమాజంలో అన్ని వర్గాల పేద వర్గాలకు ఫలాలు అందించారని అన్నారు. జాతి సమగ్ర అభివృద్ధికై అలాగే అన్ని వర్గాలలో పేదల సమగ్ర అభివృద్ధికై ఎమ్మార్పీఎస్ శక్తి వంచన లేకుండా పాటుపడడం



ఎమ్మార్పీఎస్ లక్ష్యం అని అన్నారు.పూలే, అంబేద్కర్,జగ్జీవన్ రావు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని అన్నారు. సమాజానికి మాదిగ జాతి సామాజిక ఉద్యమానికి దిక్సూచిలా ఉండేలా ఉద్యమం నిర్మాణం జరగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సంఘ పెద్ద మను షులు,గొర్రె అంజయ్య, బొల్లె గుంట గంగాధర్, జిల్లా నాయకులు బోనగిరి కిషన్,ఇబ్రహీంపట్నం మండలం ఇన్చార్జి బంగారి హరిదాస్,కోత్తూరి రాజేశ్వర్,బొల్లె నడిపి రాజు,గొర్రె సురేష్,టప్ప రాజేశ్వర్, గొర్రె శంకర్,బొల్లె సురేష్,గొర్రె పెద్ద సురేష్,బొల్లె గంగ నరసయ్య, సుద్దాల విజయ్,మోర్తాడ్ చిన్న నరసయ్య,మోర్తాడ్ విజయ,బొల్లె సుశీల,జాగర్ల లత,బొల్లె జ్యోతి, మాదిగ యువజన సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావు పై ఎమ్మెల్యే సంజయ్ వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

– కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుపై ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ ఖండించారు. మంగళవారం జువాడి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు.ప్రజలు ఆదరించి గెలిపించిన తర్వాత స్థానికులు, స్థానికేతరులు అనే తేడా ఉండదని, ప్రజల తీర్పే అంతిమమని పేర్కొన్నారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలు మానుకుని ప్రజా సమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే సంజయ్‌ను డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్,నునుగొండ నరేష్ , గుడికందుల అజయ్, కాంగ్రెస్ నాయకులు జెట్టి లక్ష్మణ్, ముఖీం,అందే మారుతి, తదితరులు పాల్గొన్నారు.

25వ వార్డులో బోరుబావి పునరుద్ధరణ

ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి పట్టణంలోని 25వ వార్డులో నిరుపయోగంగా ఉన్న బోరుబావిని కౌన్సిలర్ ఆశ్ర ఫర్షిన్ జవీద్ మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారు. బోరును ఫ్లషింగ్, డ్రిల్లింగ్ చేయడంతో పాటు కాలిపోయిన పాత మోటార్ స్థానంలో కొత్త మోటార్‌ను ఏర్పాటు చేశారు.మంగళవారం చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్ లు కొబ్బరికాయ కొట్టి బోరు మోటార్‌ను ప్రారంభించారు. అనంతరం చైర్మన్ లింబద్రి మాట్లాడుతూ పట్టణ ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ గుడికందుల అజయ్, జావిద్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు గమ్యం చేరేవరకు శ్రమించాలి

మల్లాపూర్ ,ప్రభాతవార్త:



ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ నందు విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్బుక్కులు, యూనిఫామ్, మరియు షూస్, ఉచిత భోజనం. ఇందులో భాగంగా ఈరోజు ప్రతి విద్యార్థికి 12 నోటు బుక్స్ అందించడం జరిగింది. వీటి విలువ సుమారు 650 రూపాయలు. ఇంతకుముందు ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రతి విద్యార్థికి అందించిన విషయం విధితమే మధ్యతరగతి బీద తల్లిదండ్రులైన పిల్లలకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలను ఉచిత నోట్ బుక్కులను పంపిణీ చేయడం జరుగుతుంది. రానున్న రెండు మూడు రోజుల్లో ప్రతి విద్యార్థికి కాలేజ్ బ్యాక్, షూస్ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ , అధ్యాపకులు నంచర్ల రాజేష్, సంతోష్, శ్రీనివాస్ మహేష్, రాజేందర్, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రంలో ఘనంగా మల్లాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న మంగళవారం రోజున జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ముద్దం శరత్ గౌడ్ ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం మండల అధ్యక్షులు బండి లింగస్వామి గౌడ్ ,ముధం సత్యనారాయణ గౌడ్ , పెరుమండ్ల అర్జున్, గొట్టి పడత సత్యం ,ఆలాల నరసయ్య ,గొట్టిపడుత లక్ష్మీరాజం, పెరుమాండ్ల నవీన్, నాగుల నారాయణ, బండి సత్యం, ముద్దం శ్రీధర్, సతీష్, నవీన్, అజయ్, అనిల్ రవి రమేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను తప్పు పట్టించడం మానుకోండి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.



వీణవంక, ప్రభాతవార్త: కళ్యాణలక్ష్మీ, షాది ముభారాక్ పథకాలపై హై కోర్టులో కొనసాగుతున్న ప్రక్రియను బిఆర్ఎస్‌నేతలు వాస్తవాలు తెలుసు కోకుండా ముఖ్య మంత్రిపై కుట్రగా చిత్రీకరించడం, రాజకీయ దుష్ప్రచారం చేయడం తప్ప మరొకటి కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలీల సత్యనారాయణ,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ లు మంగళవారం విమర్శించారు. కోర్టులో కేసు ఉన్నప్పుడు ప్రభుత్వం న్యాస్థానంలో తన వాదనను సమర్థవంతంగా వినిపించాల్సి ఉంటుందని, అయితే న్యాయ ప్రక్రియను రాజకీయంగా వక్రీకరించి ,పేద ఆడబిడ్డలను భయపెట్టడం ,ప్రజలను రెచ్చ గొట్టడడం మానుకోవాలని వారు బి ఆర్ ఎస్ నేతలకు హితవు పలికారు.

మెట్‌పల్లి వార్త

ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి ఉత్సవాలు ఆత్మకూర్, ఆత్మనగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి,మిఠాయిలు పంపిణి చేశారు.ఈసందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన పోర్నాట స్ఫూర్తిదాయకమని ఆయన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలువేరి విజయ విజయ్ గౌడ్,ఉపసర్పంచ్ సంపంగి యమునా మైసారెడ్డి,మాజీ ఎంపీపీ పాలెపు నీల,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి రజిత,గౌడ సంఘం అధ్యక్షులు వన్నెల రాజ మల్లయ్య,నాయకులు చిలివేరి శ్రీధర్ గౌడ్,దిలీప్ గౌడ్,బండ రాజేందర్,రాములు గౌడ్, గ్రామ కుల సంఘాల పెద్ద మనుషులు,గ్రామస్తులు, గౌడ కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేనలో చేరిన మహిళా సంఘం సభ్యులు

కండువా కప్పి ఆహ్వానించిన డా.రఘు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్)లో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మెట్ పల్లి పట్టణం 20వ వార్డుకు చెందిన ఎంఏ ముఖీమ్ ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులు, యూత్ సభ్యులు దాదాపు 40 మంది మంగళవారం టీఆర్ఎస్లో చేరారు.మెట్పల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రఘు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందుకే టీఆర్ఎస్లో చేరుతున్నారని రఘు అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో టీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్స్ కు ఘన సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రంలో గత 19 సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్ గా ఉద్యోగం చేస్తూ ఇటీవలే మెట్ పల్లి కి బదిలీపై వెళ్లిన ముత్యాల ఇందిరను,అలాగే ఆయా గా పనిచేసి ఇటీవలే ముత్యాల ఇందిర స్థానంలో అంగన్వాడి టీచర్ గా నియమింపబడ్డ జాల సంజనను మల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,జిల్లా సైనిక్ మోటివేషనల్ ఇంచార్జి రాంప్రసాద్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు పుప్పాల మహేష్,ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలి

– జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు సి సి టి ఎన్ ఎస్ వినియోగం, సైబర్ నేరాల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం,కేసుల దర్యాప్తులో ఎ స్ పి వినియోగంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సి సి టి ఎన్ ఎస్ లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్ స్టేషన్లలో కేసులు, నేర సమాచారం, ఇతర వివరాల డేటా నమోదును సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, వేగం పెంపొందించేందుకు కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. నేరాల నియంత్రణ, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, కేసుల దర్యాప్తు పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోని ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. జాతీయ స్థాయి పోర్టల్స్‌ను సమర్థవంతంగా వినియోగిస్తు సైబర్ నేరాల దర్యాప్తును మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ఫలితాల సాధనకు అనుకూలంగా నిర్వహించవచ్చని తెలిపారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తూ, సైబర్ మోసాల పట్ల గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన వారికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందనలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రశాంతంగా,పారదర్శకంగా ముగిశాయి.జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఎన్నికల నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు,ఆర్.ఐ అడ్మిన్ పర్యవేక్షణలో సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకుని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పోలింగ్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ, అధికారులకు పలు సూచనలు చేశారు.

నూతన కార్యవర్గ వివరాలు:

అధ్యక్షుడు: ఎస్. గోపాల్ (కానిస్టేబుల్, వేములవాడ టౌన్) ఉపాధ్యక్షులు: వి. రవి (స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్), వెంకట్రాజం (ఎస్.ఐ, వేములవాడ రూరల్) కార్యదర్శి (సెక్రటరీ): కె. నాగేశ్వరరావు (సీఐ, సిరిసిల్ల రూరల్) సంయుక్త కార్యదర్శి (జాయింట్ సెక్రటరీ): డి. శ్రీనాథ్ రాజ్ (కానిస్టేబుల్, గంభీరావుపేట) ఆర్గనైజింగ్ సెక్రటరీ: ఎం. ప్రకాష్ (కానిస్టేబుల్, స్పెషల్ బ్రాంచ్)కోశాధికారి(ట్రెజరర్):ఎ. వేణు (డీపీవో) ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు: కె.గోపాల్ (కానిస్టేబుల్, ముస్తాబాద్)ఎ. శ్రీనివాస్ (కానిస్టేబుల్, ఎల్లారెడ్డిపేట)ఎ. సుధాకర్ (కానిస్టేబుల్, బోయినపల్లి)పద్మ (హెడ్ కానిస్టేబుల్,తంగళ్లపల్లి)గడ్డం మహేష్(కానిస్టేబుల్,ఆర్మ్డ్ రిజర్వ్)బి. తిరుపతి (కానిస్టేబుల్,ఆర్మ్డ్ రిజర్వ్)ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, సిబ్బంది సంక్షేమానికి సమన్వయంతో కృషిచేయాలని ఆకాంక్షించారు.

సిరిసిల్ల ఐసిడిఎస్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు నేటి నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

ఐసిడిఎస్ ప్రాజెక్టు, సిరిసిల్ల పరిధిలోని 35 అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ (ధృవీకరణ) నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ సిరిసిల్ల సిడిపిఒ కె. సబితా కుమారి తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు 2 సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకొని, బుధవారం ఉదయం 10.30 గంటలకు ఖిఖిసెస్ ఆఫీస్ పక్కన ఉన్న 5వ వార్డు కమ్యూనిటీ హాల్ లో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు మాత్రమే వెరిఫికేషన్‌కు హాజరుకావాలని, ఇతరులను అనుమతించబోరని స్పష్టం చేశారు. ఒకవేళ అభ్యర్థులు హాజరు కాకపోతే అట్టి దరఖాస్తును పూర్తిగా తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు. హాజరు కావాల్సిన మండలాల వారీగా తేదీల వివరాలను ఆమే తెలిపారు. ఈ నెల 19 న ముస్తాబాద్ మండలం (ముస్తాబాద్, గూడెం సెక్టార్లు) 5 కేంద్రాలు, 190 దరఖాస్తులు,ఎల్లారెడ్డిపేట మండలం (ఎ ల్లారెడ్డిపేట, గొల్లపల్లి సెక్టార్లు) 3 కేంద్రాలు, 91 దరఖాస్తులు,20న గంభీరావుపేట మండలం (గంభీరావుపేట, లింగన్నపేట సెక్టార్లు) 8 కేంద్రాలు, 166 దరఖాస్తులు, తంగళ్లపల్లి మండలం (తంగళ్లపల్లి, జిల్లెళ్ల సెక్టార్లు) 8 కేంద్రాలు, 146 దరఖాస్తులు, 21న సిరిసిల్ల మండలం (అంబేడ్కర్ నగర్, సుభాష్ నగర్, బి.వై నగర్ సెక్టార్లు)11 కేంద్రాలు,406 దరఖాస్తుల అభ్యర్థుల వెరిఫికేషన్ జరుగుతుందని సిడిపిఒ తెలిపారు.దరఖాస్తు చేసుకున్నప్పుడు వచ్చిన ఎక్నాలెడ్జ్‌మెంట్ కాపీ,పదవ తరగతి ఒరిజినల్ మెమో,ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమో,ఇటీవల తహశీల్దార్ నుండి పొందిన కుల మరియు నివాస ధృవీకరణ పత్రాలుదివ్యాంగులకైతే సదరం (సర్టిఫికెట్/ యూడిఐడి కార్డ్ అనాథలైతే తహశీల్దార్ జారీ చేసిన అనాథ ధృవీకరణపత్రం వితంతువులకైతే భర్త మరణ ధృవీకరణ పత్రం అదనపు విద్యా అర్హతలు ఉంటే వాటి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని పైన తెలిపిన తేదీలలో మార్పులు చేర్పులు చేయడానికి సంబంధిత అధికారులకు పూర్తి అధికారం ఉందని దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని సిడిపిఒ సబిత కోరారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలపై బిఆర్ఎస్ దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలపై బిఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు . మంగళవారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిన్నటి రోజున బి ఆర్ ఎస్ ధర్నాను పట్టణ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజలు చీకొడుతున్న వారికి బుద్ధి రాదని కోర్టు వెనుక కుట్ర రాజకీయాలు జరుగుతుందని కోర్టులో కేటీఆర్ అనుచరులతో పిటిషన్ వేయించారని అని మాకు అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.కళ్యాణ లక్షి ్మ షాది ముబారక్ అమలుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఏ పరిస్థితిలోనూ వాటిని రద్దు చేసి ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేకమైన సంక్షేమ పథకాలు అందిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ పార్టీకి వణుకు పుడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు , కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కౌన్సిలర్లు లింగంపల్లి గంగరాజు ,కూరపాటి శ్రీశైలం, నక్క నరసయ్య, రవి, నాయకులు బొప్ప దేవయ్య, భైరి ప్రభాకర్ ,కంసాల మల్లేశం , లక్ష మ్ణ్, పరశురాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోయిన్ పల్లి గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఈ నెల 25 న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు దానిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.బోయిన్ పల్లి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో 16 సీట్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ ఏడు సీట్లు బైపిసి 25 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

సిరిసిల్ల వార్త

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా,ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాలలోగౌడ సంఘ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.స్వాభిమానం,పేదలసంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ రాజయ్య, ముంజ భాస్కర్, కోయ్యడ భాస్కర్, సార మల్లేశం, దొడ్ల దేవేందర్ గౌడ్, కొమిరే లక్ష్మణ్,యాదగిరి,ముత్యం బాలన్న,బండారి దేవయ్య,అంతటి శ్రీకాంత్, బొంగోని అనిల్,రవీందర్, అమర్,కిషోర్,జ్ఞానేశ్వర్,బత్తిని మల్లయ్య, ఉపసర్పంచ్ బండారి నరేష్,సార నారాయణ,బత్తిని సాయి,బత్తిని అంజయ్య, దుద్దెడ బాల్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు లేక నిలిచిపోయిన అంబేద్కర్ సంఘ భవనం

నిధుల కోసం ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండలములో 22 గ్రామాల దళిత సంఘాల నాయకులకు సంబంధించిన అంబేద్కర్ యువజన సంఘ భవనాన్ని అప్పటి ప్రభుత్వంలో నిర్మించిన భవనము నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోయింది. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాంపెల్లి శ్రీనివాస్ మంగళవారం మరిన్ని నిధుల మంజూరు కోసం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ పనులకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి మధ్యలో నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేయాలని మండల దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు.

ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

-జగిత్యాల కలెక్టరేట్ లో ఘనంగా జయంతి వేడుకలు

-పాల్గొన్న కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో జన్మించి, తన కాలంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.పాపన్న కేవలం ఒక యుద్ధ వీరుడు కాదు. కోటలను జయించిన సైనిక నాయకుడిగా మాత్రమే ఆయనను చూడటం ఆయన చారిత్రక ప్రాధాన్యతను పరిమితం చేయడమే అవుతుంది. గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను సమీకరించి,3 అప్పటి ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసిన ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన గాథలో ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా భాగస్వామ్యం, అధికారంలో భాగస్వామ్యం వంటి విలువలు అంతర్లీనంగా కనిపిస్తాయి.17వ శతాబ్దంలోనే సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలను ఏకం చేసి తన పోరాటానికి పునాది వేసిన పాపన్న.. అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండాల్సిన అవసరం లేదని తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. ఈసందర్భంగా ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, డి ఆర్ వో ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ నర్సింగ పూర్ గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న శ్రీ లక్ష్మి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహిళా సంఘాల బలోపేతానికి వారి ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.మహిళల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు వారి ఉన్నతికి బహుముఖ వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.దీనిలో భాగంగానే జిల్లా కేంద్రంలో ఆరు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇందిరా మహిళా శక్తి భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజా సంక్షేమంతో పాటు విద్య,వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.విద్యాలయాలు మన దేవాలయాలని,విద్యతోనే వికాసంతో పాటు సమాజంలో ఆర్థిక,సామాజిక అసమానతలు తొలగిపోతాయని స్పష్టం చేశారు.టాస్,ఉల్లాస్ వంటి కార్యక్రమాల ద్వారా మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించి వారికి ఉన్నత విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. అలాగే స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో బిఎస్సీ హెల్త్ సైన్స్ కోర్సు ద్వారా ఎంతోమంది విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని,ఏటిసి కేంద్రం ఏర్పాటుతో యువతకు మెరుగైన ఉపాధి మార్గాలు సుగమమవుతున్నాయని చెప్పారు.నర్సింగ పూర్ గ్రామంలోని డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్లాస్టిక్ నియంత్రణ చేపట్టడం ద్వారా అనేక పర్యావరణ,ఆరోగ్య సమస్యలను అరికట్టవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య,ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,సర్పంచ్ వంశీ,ఉప సర్పంచ్ సంతోష్,సమిండ్ల శ్రీనివాస్,ఎంపిడిఓ రమాదేవి, ఎమ్మార్వో హకీమ్,ఎంపిఓ రవి బాబు,ఏఈ విజయ్,ఏపీఎం రాజు,మాజీ సర్పంచులు బాల ముకుందం,సరోజన మల్లారెడ్డి,నరేష్, సర్పంచులు గంగమల్లయ్య,ప్రకాశ్, మాజీ ఎంపీటీసీలు కూడుకల లక్ష్మణ్,రాజ నర్సయ్య, నాయకులు తిరుపతి,శేఖర్ రెడ్డి,మహిళా సంఘం ప్రతినిధులు దివ్య,భాగ్య లక్ష్మి ,పద్మ, గడ్డం లక్ష్మి,వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు

నూతన ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణానికి భూ స్థల పరిశీలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల జిల్లాలోని ధరూర్ క్యాంప్‌లో నూతన ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణం కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ భూ స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలం, అందుబాటులో ఉన్న విస్తీర్ణం, మౌలిక వసతులు తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ జగిత్యాల అర్బన్ తాసిల్దార్ రామ్మోహన్ , హౌసింగ్ డి.ఈ. భాస్కర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ ప్రతిష్ఠాపన,హోమ కార్యక్రమాలు హాజరైన ఎమ్మెల్యే దంపతులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట,హోమ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వారి సతిమణి రాధిక దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన యజ్ఞ హోమాల్లో పాల్గొన్న వారు, విగ్రహ ప్రతిష్టానంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేదాశీర్వచనం గావించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,హనుమాన్ స్వామివారి కృపాకటాక్షాలతో అంతర్గం గ్రామ



ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ నిర్వాహకులు,గ్రామ పెద్దలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జగిత్యాల వార్త



రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి

సోమాజిగూడ యశోద ఆసుపత్రి రోబోటిక్ సర్జన్ దాచేపల్లి సునీల్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:ఆధునిక విధానాల్లో రోబోటిక్ సర్జరీ అనేది విజయవంతమైన ఆపరేషన్ అని దీని ద్వారా మోకాళ్ళ మార్పిడి చేయించుకోవచ్చునని హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాచేపల్లి సునీల్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం సోమాజిగూడ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు మోకాళ్ళ మార్పిడి రోబోటిక్ సర్జరీ ప్రయోజనాలపై ప్రముఖ రోబోటిక్ సర్జన్ దాచేపల్లి సునీల్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్ తర్వాత చాలా మందికి నొప్పి నుంచి ఉపశమనం లభించి సాధారణ జీవితానికి తిరిగి వచ్చి తమ పనులు తామే చేసుకోవచ్చునన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 30 లక్షలకు పైగా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని వివరించారు. సరైన సమయంలో మోకాళ్ళ మార్పిడి చేయించుకోవడం ద్వారా 20 నుంచి 25 సంవత్సరాలు మంచి ఫలితాలు వుండే అవకాశం ఉందన్నారు. అనవసరమైన ఖర్చులు కంటే ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆధునిక టెక్నాలజీపై ఖర్చు చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలను ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజం చెప్పాలంటే మోకాళ్ళ మార్పిడి అనేది ఒక విజయవంతమైన రోబోటిక్ సర్జరీ అని కిడ్నీలపై దుష్ప్రభావాల ప్రమాదాన్ని కూడా తగ్గించుకునేందుకు ఇది చక్కని అవకాశమన్నారు. మోకాళ్ళ మార్పిడి చికిత్స చేయకుండా వదిలేస్తే కొంతమంది ఒక దశలో మంచానికే పరిమితమైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఉదహరించారు. ఈ అవగాహన సదస్సులో సీనియర్ మేనేజర్ సుధీర్ కుమార్, మేనేజర్ హరీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..

భవిష్యత్తుపై దృష్టి సారించాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని స్థానిక ఎస్సై ఎ. నరేష్ సూచించారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం యాంటీ డ్రగ్స్, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై నరేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాల వైపు ఆకర్షించే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు విద్యాభ్యాసం, కుటుంబ జీవితం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ చదువుపై, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు హితవు పలికారు. మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టాలు వాటి వల్ల ఎదురయ్యే పరిణామాలను వివరించారు. అనంతరం పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలురు, బాలికలను లైంగిక వేధింపులు, దాడులు, ఇతర లైంగిక నేరాల నుంచి రక్షించేందుకు పోక్సో చట్టం అమలులో ఉందని తెలిపారు. అనుమానాస్పద, అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు మౌనం వహించకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నాణ్యతతో పీహెచ్‌సీ నిర్మాణం పూర్తి చేయాలి

-మెరుగైన వైద్య సేవలు అందించాలి
-డీఎంహెచ్‌ఓ డా.బి.రాజగోపాల్ రావు

కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త :





జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్ణీత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రాజగోపాల్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం గన్నేరువరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి డీఎంహెచ్ఓ సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణానికి సంబంధించిన పనులను పరిశీలించారు. భవనంలోని వివిధ గదులు, ఇతర సదుపాయాలను పరిశీలించి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, సాంకేతిక ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, భవిష్యత్‌లో ప్రజలకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. తదనంతరం అల్గునూరు సబ్ సెంటర్‌ను సందర్శించారు. సబ్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల స్టాక్ రిజిస్టర్, అవసరమైన మందులు తగిన పరిమాణంలో అందుబాటులో ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. మందుల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ప్రజలకు అవసరమైన మందులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సబ్ సెంటర్‌లో పరిశుభ్రత, రోగులకు అందుతున్న ప్రాథమిక వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల అమలుపై కూడా డీఎంహెచ్ఓ వివరాలు తెలుసుకున్నారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ సహాయంలో సఖి కేంద్రం ముందుండాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

న్యాయ సహాయంలో "సఖి" కేంద్రం ముందుండాలని, సఖి సెంటర్ తో గృహహింస నిరోధక చట్టం 2005 ప్రకారం పీసీఆర్ కోర్టులో ఫైల్ చేస్తున్న కేసులు పెండింగ్ లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సమన్వయంతో బాధితులకు న్యాయ సహాయం అందించడంలో సఖి కేంద్రం ముందుండాలని ఆమె సూచించారు. మంగళవారం కరీంనగర్ సప్తగిరి కాలనీలోని సఖి కేంద్రంలో 13వ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యలను సఖి సెంటర్ నిర్వాహకురాలు దామెర లక్ష్మి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, పీసీఆర్ కోర్టు నుండి ప్రైవేట్ అడ్వకేట్ ద్వారా ఫైల్ చేయబడుతున్న గృహహింస కేసులలో రక్షణాధికారి ద్వారా నిర్వహించబడే ఎంక్వయిరీ (డీఐఆర్) ఐసీడీఎస్ సీడీపీఓల సమన్వయంతో పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. సఖి సెంటర్‌కు వస్తున్న బాధిత మహిళలు, బాలికలకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించడంలో అనుబంధ శాఖలతో పాటు జిల్లా సంక్షేమ



అధికారి ఆధ్వర్యంలో అన్ని శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జీవో ఎంఎస్ నెంబర్ 28 ప్రకారం అందించబడే విక్టిమ్ కాంపెన్సేషన్ కేసులలో ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వరకట్న వేధింపుల కింద నమోదైన కేసుల స్టేటస్ వివరాలను అప్పగించాలన్నారు. సఖి సెంటర్‌లో కౌన్సిలింగ్‌లో భాగంగా న్యాయ సలహాల ద్వారా బాధిత మహిళలు తీసుకున్న చర్యల రిపోర్టును అందించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, మెప్మా పీడీ స్వరూప రాణి,అధికారులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ



అందించిన సేవలు ఎంతో గొప్పవని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నేతాజీ వేషధారణలో ఆకట్టుకోవడంతో పాటు, దేశభక్తి గేయాలను ఆలపించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం కరీంనగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంలు, పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పాపన్న చేసిన చారిత్రక పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

దివ్యాంగ పిల్లలకి ఉచిత ఉపకరణాల పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

కరీంనగర్ భవిత కేంద్రం నందు జిల్లా వ్యాప్తంగా ముందు నిర్ధారించిన దివ్యాంగ పిల్లలకి ప్రశాంత్ రెడ్డి జిల్లా విద్యాధికారి, కరీంనగర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. తిమ్మాపూర్ మండలం నుండి 15 మంది దివ్యాంగ పిల్లలకి ఉపకరణాలు పంపిణీ చేశామని మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలియజేశారు .ఈ కార్యక్ర మంలో సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, ఐ ఈ ఆర్పీ రాపర్తి గణేష్ ,దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



శాతవాహన విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ జేఏసీ విద్యార్థులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని విద్యార్థులు స్మరించుకున్నారు. అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చూపిన ధైర్యం, సామాజిక న్యాయం కోసం సాగించిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విద్యార్థులు అన్నారు. కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన... 27 దరఖాస్తులు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మండల స్థాయి ప్రజావాణి కి భారీ స్పందన లభించింది. నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి వి జగదీశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలి రోజు కావడంతో ప్రజావాణికి 27 దరఖాస్తులు వచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామోహన్ చారి తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు 17, మండల పరిషత్ కు 06, విద్యుత్ శాఖకు 01, హౌజింగ్ కు 01, ఆర్ అండ్ బి శాఖకు 01 కాగా మొత్తంగా అయిదు శాఖలకు గాను 27 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేసి, ఆయా శాఖలకు పంపించి సమస్యల పరిష్కారం లేదా ప్రయత్న, ప్రక్రియ అనంతరం తిరిగి వాటిని ఆన్లైన్ లో నమోదు చేసి, వాటి ప్రోగ్రెస్ నివేదిక ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ కళావతి, ఎంపీఓ కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి పున్నం చందర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

కరీంనగర్ లీగల్, ప్రభాత వార్త: ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి రాజ్యస్థాపన చేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని పలువురు న్యాయవాదులు కొనియాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గడ్డం లక్ష్మణ్, చంద్రపాటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కోర్ట్ కాంప్లెక్స్ లో సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేశారు. భూస్వాములకు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పాపన్న అని అన్నారు. గోల్కొండ కోటపై దాడి చేసి స్వాధీనం చేసుకొని రాజస్థాపన చేశారని గుర్తు చేశారు. పాపన్న జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి నాగరాజు, ఎర్రం రాజ రెడ్డి, ఆరెల్లి రాములు, కొత్త ప్రకాష్, జనగామ నరేష్, జక్కనపల్లి గణేష్, బెజ్జంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నేతల నిరక్ష్యం తగదు : సిపిఐ నేత మర్రి వెంకటస్వామి

మూడో రోజుకు చేరిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:



జర్నలిస్టుల నివేశన స్థలాలపై కాంగ్రెస్ నేతల నిరక్ష్యం తగదని సిపిఐ సీనియర్ నాయకులు మర్రి వెంకటస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యను పరిష్కరించకుండా అధికార యంత్రాంగం కాలయాపన చేస్తే సహించేది లేదని, అవసరమైతే ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలను కలుపుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి జర్నలిస్టుల నివేశన స్థలాలపై అక్రమంగా కేసులు నమోదు చేయించడాన్ని నిరసిస్తూ హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో పాత్రికేయులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని సందర్శించిన సిపిఐ సీనియర్ నాయకులు మర్రి వెంకటస్వామి జర్నలిస్టులకు సంపూర్ణ సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ... ఉపఎన్నికల సమయంలో అప్పటి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ తదితర అధికారుల సమక్షంలో ఇంటి నంబర్లు కేటాయించి, చట్టబద్ధంగా 120 గజాల స్థలాలకు పట్టాలు అందజేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ఆధారంగా జర్నలిస్టులు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నారని, అందరికీ ఇంటి నంబర్లు సైతం మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా ఉన్న భూమి విషయంలో అధికారులు వాస్తవాలను న్యాయస్థానం ముందుంచి సమస్యను పరిష్కరించాల్సింది పోయి, కోర్టు పేరుతో చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. న్యాయస్థానం నుంచి ఎలాంటి స్టే ఉత్తర్వులు లేనప్పటికీ అధికారులు, నాయకులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి...

జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు, అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న బాధిత జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తక్షణమే స్పందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, తహశీల్దార్, ఆర్డీవోలు వెంటనే దీక్షా శిబిరాన్ని సందర్శించి సమస్య పరిష్కారంపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత జర్నలిస్టులు, జేఏసీ నాయకులు వంగల హనుమంత్ గౌడ్, వేల్పుల రత్నం, ఓసి జెఏసి నాయకురాలు ప్రభావతి రెడ్డి, బిసి జెఏసి నాయకులు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మన్న, ప్రజా సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జమ్మికుంట ప్రాంతంలో కాంగ్రెస్ వార్తలను బహిష్కరిస్తాం... జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్...హుజూరాబాద్ జర్నలిస్టుల స్థలాలపై కోర్టు కేసును కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డి విత్ డ్రా చేసుకునేలా హుజూరాబాద్, జమ్మికుంట ప్రాంతాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని, లేనియెడల జమ్మికుంట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వార్తలను బహిష్కరిస్తామని జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్ హెచ్చరించారు. హుజూరాబాద్ జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు జమ్మికుంట ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కొన్నేళ్లుగా హుజూరాబాద్ జర్నలిస్టులు ఎదురుచూస్తున్న నివేషణ స్థలాలను పొందినప్పటికీ వాటిపై కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డి కేసు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జర్నలిస్టులు నసిరుద్దీన్, సదానందం, భీమన్న, సాయికుమార్, రవి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

– పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్

– హుజూరాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

జమ్మికుంట/హుజూరాబాద్,ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన హుజూరాబాద్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన పెద్దపాపయ్యపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన అభివృద్ధి ప్రణాళిక ఆన్‌లైన్ డేటా నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని 6 మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలతో పాటు, వీబీగ్రామ్ జీ పథకంలో భాగంగా మంజూరైన ఫాం పాండ్స్ (వ్యవసాయ క్షేత్ర కుంటలు), ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (సామూహిక మరుగుదొడ్లు) నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. అన్ని అభివృద్ధి పనులను ప్రగతిపథంలోకి తీసుకురావాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమీక్ష సమావేశం ముగిసిన అనంతరం సింగాపూర్ గ్రామంలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఫాం పాండ్స్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో), మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), మండల పంచాయతీ అధికారులు (ఎంపీవోలు), పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అణచివేతకు తలవంచని పోరాట యోధుడు సర్వాయి పాపన్న

కమలాపూర్ లో, ఘనంగా జయంతి వేడుకలు

కమలాపూర్: ప్రభాతవార్త.



బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక, తెలంగాణ వీరత్వానికి నిలువెత్తు నిదర్శనం అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు కమలాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిజెపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ "సర్వాయి పాపన్న గౌడ్ మన తెలంగాణ నేలపై పుట్టిన మహా యోధుడు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, సామాజిక సమానత్వం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ధీరుడు.ఆయన జీవితంలోని ధైర్యం, సాహసం, సమానత్వం, ఆత్మగౌరవం నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయి. అణచివేతకు తలవంచని ధైర్యం... అన్యాయానికి ఎదురు నిలిచిన పోరాటం.ప్రజల ఆత్మగౌరవం కోసం సాగిన మహా ఉద్యమే సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అని కొనియాడారు.ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ,సమానత్వం వెనుక పాపన్న గౌడ్ లాంటి వీరుల త్యాగాలు ఉన్నాయి. వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు, శ్రీనివాస్, సాంబరావు, శోభన్ బాబు, రవికుమార్,అరవింద్, రమేష్, అశోక్, ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మ్ ఫాండ్ స్థలాన్ని పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఎంపీడీవో రామకృష్ణ ఫార్మ్ పాండ్‌స్థలాన్ని, జియో ట్యాగింగ్, ఫోటో క్యాప్చర్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీసం ఐదు ఫార్మ్ పాండ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్షపు నీటిని సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం,రైతులకు సాగునీటి భద్రత కల్పించడంలో ఫార్మ్ పాండ్లు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాజల, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్ పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



బహుజన వీరుడు సర్వాయి పాపన్న

– జమ్మికుంటలో ఘనంగా 376వ జయంతి వేడుకలు

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ గడ్డపై సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్, కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ కొనియాడారు. పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతిని పురస్కరించుకుని, సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద పాపన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేని సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడి, అనంతరం పట్టణంలోని శివాలయంలో గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు, కనుమల్ల గణపతి, ఆకుల రాజేందర్, కోరపల్లి మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గండి యాదగిరి, మొగిలిపాక లక్ష్మ శ్రీణ్‌గౌడ్, పల్లె శ్రీనివాస్ గౌడ్,బండ వెంకన్న,కారుపాకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాదన్నపేటలో ప్రత్యేక వైద్య శిబిరం

68 మందికి ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

కమలాపూర్: ప్రభాతవార్త.



ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మాదన్నపేట గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ హైదర్ వైద్య సేవలు అందించారు.శిబిరంలో మొత్తం 68 మంది గ్రామ ప్రజలకు పూర్తి ఆరోగ్య పరీక్షలు చేశారు. రక్తపోటు, మధుమేహం, జ్వరం తదితర అనారోగ్య లక్షణాలను పరిశీలించి వైద్య సలహాలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ "గ్రామాల్లో ప్రజలు చిన్న చిన్న అనారోగ్యాలను కూడా నిరక్ష్యం చేస్తున్నారు. అందుకే ఇలాంటి శిబిరాల ద్వారా ముందస్తుగానే వ్యాధులను గుర్తించి చికిత్స అందిస్తున్నాం. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప పీహెచ్‌సీ లేదా పల్లె దవాఖానను సంప్రదించాలి" అని సూచించారు.గ్రామంలో ఇలాంటి శిబిరం ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రానికి వెళ్లకుండానే ఉచితంగా వైద్య సేవలు అందడంతో పేదలు సంతోషం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తి రమేష్, గ్రామ సెక్రటరీ విద్యాసాగర్ రెడ్డి, ఏఎన్ఎంలు సంపూర్ణ, సరస్వతి, ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి, మాధవి, సుభాషిని తో పాటు వైద్య సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కె. గార్డెన్స్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను సర్పంచులు తమ దృష్టికి తీసుకువచ్చిన సందర్భంగా మాట్లాడుతూ, అధికార యంత్రాంగం, 30 గ్రామాల సర్పంచులు విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజనీర్, రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ వివిధ శాఖల అధికారులతో సమీక్షించడం జరిగిందని, అధికారులు గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి సర్పంచుల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు తీర్చాలని, ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పెద్దపల్లి మండల విద్యాభివృద్ధికి 16 కోట్ల నిధులు ఖర్చు చేస్తామని, నూతన పాఠశాల భవనాలు, భవనాల మరమ్మతులు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, టాయిలెట్స్ నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి పనులు చేపట్టామని, సర్పంచులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. రాబోయే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో రావాలని ఆదేశించి, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కే శ్రీనివాస్,మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, రాజయ్య, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల నరేష్, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించాలి

పెద్దపల్లి జిల్లా టీజీఈజేఏసీ కన్వీనర్,

గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తూము రవీందర్ పటేల్

టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో విస్తృత కార్యవర్గ సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించాలని పెద్దపల్లి జిల్లా టీజీఈజేఏసీ కన్వీనర్, పెద్దపల్లి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో తెలంగాణ ఎంప్లాయీస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత కార్యవర్గ కమిటీ సమావేశంలో తూము రవీందర్ పటేల్ పాల్గొని పెద్దపల్లి జిల్లా ఉద్యోగులు, అధికారుల సమస్యలను రాష్ట్ర జేఏసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సందర్భంగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జేఏసీ కమిటీ సభ్యులు, వివిధ ఫోరముల అధ్యక్షులు, అన్ని జిల్లాల చైర్మన్లు, కన్వీనర్లు, జంట నగరాల ఉద్యోగుల ప్రతినిధుల సమక్షంలో ఈ నెల 27 న అన్ని జిల్లా



కేంద్రాలలో ఒక రోజు మహాధర్నా, ఆ రోజు నుండి పీఆర్సీ నివేదిక వచ్చే వరకు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరుకావడం, సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్త నిరసన, సెప్టెంబర్ 10 న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఈ సమావేశంలో ఈహెచ్ఎస్ అమలులో అధికారుల అలసత్వం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని మరింత పటిష్టంగా అమలు చేయాలని, గత 3 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 2వ పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని కోరినట్లు తెలిపారు.

పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మోలుగూరి అంజయ్యగౌడ్



సుల్తానాబాద్, ప్రభాతవార్త: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని కులాలను ఏకం చేసి గోల్కొండ సామ్రాజ్యాన్ని జయించిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ మోలుగూరి అంజయ్యగౌడ్ అన్నారు. గొల్లపల్లి-నారాయణరావుపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న 369వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంజయ్యగౌడ్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న చూపిన సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి మార్గంలో నేటి సమాజం ముందుకు సాగాలన్నారు. గీత కార్మికులకు రావాల్సిన ఎక్స్‌గ్రేషియాను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గీత కార్మికులకు వాహనాలు అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందున సహకార సంఘాల ద్వారా వాటిని త్వరగా పంపిణీ చేయాలని సూచించారు.గీత కార్మికులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాలని, వైన్స్ దుకాణాల్లో 25 శాతం వాటాను గీత కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ రాములు, గుర్రం మల్లేశం, వార్డు సభ్యులు మోలుగూరి ప్రశాంత్, మోలుగూరి శ్రీనివాస్, సత్తయ్య, నాగపూర్ కొమురయ్య, ఇల్లందుల సంపత్‌గౌడ్, బాలసాని అనిల్, మోలుగూరి స్వర్ణకుమార్, సాయిదీప్, ఇల్లెందుల సాయి, గుర్రం సాయి తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ విజయరమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ గడ్డపై వీరత్వానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతిని పురస్కరించుకొని జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో మంగళవారం విగ్రహ దాత నాంపల్లి స్వామి,గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని గౌడ సంఘం సోదరులతో కలిసి ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ ఆనాడు పాపన్న మొగల్ చక్రవర్తులపై దండయాత్ర చేసి కళ్ళు అమ్ముకునేందుకు గౌడ కులస్తులకు కప్పాని శిష్యులు కట్టించుకునేవారు వాటి నిర్మూల నకై పాపన్న వీరోచిత పోరాటం చేసి,విజయాన్ని సాధించాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,గోపగాని సారయ్య గౌడ్,నల్ల మనోహర్ రెడ్డి, అమరగాని ప్రదీప్,మార్కెట్ చైర్మన్లు,వివిధ గ్రామాల సర్పంచ్లు దండే వెంకటేశ్వర్లు,మెండే తిరుపతి,లంక స్వామి,నల్ల నరేందర్ రెడ్డి,ఉపసర్పంచ్లు తొంటి మధుకర్,కొప్పుల మహేష్,నాయకులు పాఠకుల అనిల్,పెంట కిషోర్,గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,గ్రామ గౌడ సంఘం పెద్ద మనుషులు,మహిళలు పాల్గొన్నారు.





పెద్దపల్లి వార్త

బాలికలకు హెచ్‌పీవీ టీకాలు అందించిన ఆరోగ్య శాఖ





ఎన్టీపీసీ,ప్రభాతవార్త:రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బాలికలకు హెచ్‌పీవీ టీకాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 14 ఏళ్ల వయస్సు కలిగిన బాలికలకు హెచ్‌పీవీ టీకాలను అందించారు. బాలికల్లో భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును తగ్గించేందుకు హెచ్‌పీవీ టీకా ఎంతో ఉపయోగకరమని వైద్యాధికారులు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సకాలంలో టీకాలు వేయించి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కిరణ్, లక్ష్మీపూర్ వైద్యాధికారి డాక్టర్ బి. మాణిక్యం రెడ్డి వైద్య సిబ్బంది విమలా,ప్రభ ఆశా కార్యకర్తలు, ఎం తిరుపతి తదితరులు పాల్గొన్నారు. బాలికలకు టీకా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో గౌడ సంఘము అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఓదెల మల్లన్న చైర్మన్ చీకట్ల మొండయ్య, స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,రాష్ట్ర గౌడ సంఘం అధికార ప్రతినిధి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని ఈ సందర్భంగా వారు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాలను అనగా తొక్కిన ధోరణి లో గౌడన్న అభ్యున్నతి కోసం పాటు పడిన వ్యక్తి సామాన్యుడి చేతిలో రాజ్యాధికారం ఉండాలనే సంకల్పంతో, అన్యాయాలను ఎదిరించి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ధీరుడు అలాగే బానిసత్వానికి వ్యతిరేకంగా ఎదురించి, మొఘల్ గోల్కొండ కోటను ఏలిన తొలి తెలంగాణ బహుజన విప్లవవీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న అని వారిని కొనియాడారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నగునూరి వెంకటలక్ష్మ గౌడ్, గౌడ సంగం నాయకులు ముంజల మహేందర్, చింతల పరశురాం, పచ్చిమట్ల స్వామి ఆయిల్ స్వామి మార్క రవికుమార్ శ్రీపతి మహేష్ పోతుగంటి వెంకటేష్ మార్క శ్రీనివాస్ మాచర్ల రాజు కాసారపు రాజు గౌడులతో వివిధ కుల సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు

వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలి

- కొండగట్టు బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

మల్యాల ,ప్రభాతవార్త:

కరీంనగర్ జగిత్యాల మార్గంలోని కొండగట్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని మంగళవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు, ఈ సందర్భంగా ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులు, రోడ్డు పరిస్థితి, వాహనాల కదలిక, వాహనాల వేగం అంశాలపై సంబంధిత అధికారుల తో కలిసి ఆరా తీశారు, ముఖ్యంగా నిత్యం కరీంనగర్ జగిత్యాల మార్గంలో బిజీగా ఉండే ఈ రోడ్డుపై పలు మలుపులు, సైడ్ బర్మ్లు లేని రోడ్డు, ప్రదేశాలను, వాహనాలకు అవరోధంగా ఉన్న చెట్లను కూడా పరిశీలించారు, అయితే లారీ ఆర్టీసీ బస్సు ఢీకొన్న పరిస్థితులను అన్ని కోణాలలో విచారించి సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని ఎస్పీ సంబంధిత అధికారులను సూచించారు, అనేక సందర్భాలలో వాహనదారులు అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పి సూచించారు, ముందున్న వాహనాలను ఓవర్టేక్ చేసే సమయంలో జాగ్రత్త వహించాలని నడపాలని, ముందున్న వాహనాలకు



ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ అశోక్ కుమార్

తగిన దూరం పాటించి ప్రధాన రహదారులలో వాహనాలను అప్రమత్తంగా నడపాలని ఎస్పి అన్నారు, కొండగట్టు లో జరిగిన ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారణ చేపడతామన్నారు, ప్రమాదానికి గల కారణాలను నిశితంగా పరిశీలించి దర్యాప్తు చేపట్టాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు, కార్యక్రమంలో డి.ఎస్.పి పురుషోత్తం రెడ్డి, జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సందాని, మలయాళ సీఐ రాజకుమార్ తో పాటు నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు,

అర్హులందరికీ సంక్షేమం - ఇదే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం

-ప్రజా పాలనలో నమ్మకాలు నిలబెడుతున్నాయి
- అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణలో అర్హులందరికీ సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ధ్యేయమని అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ అమలుపరుస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాంగానికి రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు బోనస్, సరైన మార్కెట్ వ్యవస్థ, మద్దతు ధర అందించడంతోపాటు రైతాంగానికి అండగా ఉంటున్నామని పేర్కొన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత మాదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారులందరికీ అందించిన ఘనతను అలాగే కొనసాగిస్తూ నేడు రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరి చేయడమే కాదు, వాటిని పూర్తి చేసే బాధ్యతను కూడా తీసుకొని ముందుకెళుతుండడంతో నేడు నిరుపేదలు గుడిసెలో నుంచి భవనాల్లోకి గృహప్రవేశాలు చేస్తూ ఇంటిల్లిపాటి సంతోషాలతో కొనసాగుతున్నారన్నారు.



రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లకు, తల్లులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం భరోసా ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కనీసం రేషన్‌కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని, కానీ మా ప్రజా ప్రభుత్వం నేడు రేషన్ కార్డు లేని వారికి యుద్ధ ప్రాతిపదిక మీద రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత మాదే అన్నారు. ఆరోగ్య రక్షణకై నేడు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న నిరుపేదలకు కార్పొరేట్ వైద్యంపై సి ఎం ఆర్ ఎఫ్ నిధులను మంజూరు చేస్తూ, అత్యవసర సమయంలో ఎల్ఓసి లను అందిస్తూ నేడు ఆరోగ్య భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గ్యాస్ పై 500 రూపాయల సబ్సిడీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా నిరుపేద ఆడబిడ్డలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. నేడు గృహ జ్యోతి పథకంతో ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంటు ను అందిస్తుంది కూడా మా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తూ, వారికి అండగా ఉంటున్నామని, ముఖ్యంగా మహిళలకు పావలా వడ్డీ రుణాలు అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటును నిరంతరంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ తెలంగాణ ప్రజలకు నమ్మకాన్ని నిలబెడుతున్నామని మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.

పేద విద్యార్థినిని అక్కున చేర్చుకున్న చైర్‌పర్సన్ సరిత శ్రీనివాస్

- కొనసాగేందుకు ఆర్థికచేయూత

చొప్పదండి,ప్రభాతవార్త:

పట్టణంలోని 1వ వార్డుకు చెందిన బినేవేని భవాని కుమార్తె అవని విద్యాభ్యాసానికి చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ అండగా నిలిచారు.అవని తండ్రి బినవేని బాలు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం అవని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో 6వ తరగతి చదువుతోంది. విద్యార్థిని చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో చైర్‌పర్సన్ సరిత శ్రీనివాస్ పాఠశాలఫీజును పూర్తిగా చెల్లించి ఆర్థిక చేయూతను అందించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక సమస్యల కారణంగా చదువుకు దూరం కాకూడదన్నారు. చదువులు ముందు ఉంటున్న విద్యార్థి చదువు మధ్యలోనే ఆగిపోతే ఒక మంచివిద్యార్థి భవిష్యత్తు అంధకారం అవుతుందన్న విషయాన్ని గ్రహించి ఆవని చదువును నిరంతరం కొనసాగించేందుకు ఆర్థిక



చేయూతను అందించాలని నిర్ణయించుకొని పాఠశాల యజమాన్యంతో మాట్లాడి ఫీజును తామే చెల్లిస్తానని చెప్పడం జరిగిందని చైర్ పర్సన్ సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ, విద్యార్థుల చదువుకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.తండ్రిని కోల్పోయిన చిన్నారి అవని విద్యాభ్యాసానికి ఫీజు చెల్లించి అండగా నిలిచిన చైర్‌పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.

ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అన్ని వర్గాల మహిళలకు అందజేయాలి

మల్యాల ,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి వర్గాల మహిళలకు స్వయం ఉపాధితో ఆర్థికసాధికారతకు వంద శాతం సబ్సిడీతో ఇందిరమ్మ ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందివ్వాలన్న ఆలోచన మంచిదే అయినప్పటికీ, రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎందరో దర్జీ , వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారి కుటుంబాల మహిళలకు కూడా ఈ పథకం వర్తింపజేయాలని మల్యాల బిజెపి నాయకులు,



తాజా మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్ కోరారు, గ్రామాల్లో అనేకమంది దర్జీవృత్తిని నమ్ముకుని చేతినిండా పని దొరకక పురాతన కుట్టు మిషన్లతో ఎందరో మహిళలు అవస్థలు పడుతూ జీవితాలు గడుపుతున్నారని వారిని గుర్తించి నియోజ కవర్గానికి కేటాయించిన యూనిట్ల సంఖ్య ను మరింత పెంచి అర్హులైన అన్ని సామాజిక వర్గాలకు చెందిన మహిళలం దరికీ ప్రభుత్వం ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు,

చొప్పదండి వార్త

పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటాలి

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని 3వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం మంగళవారం వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య హాజరై మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న సన్నిధిలో కాంగ్రెస్ నాయకుల పూజలు

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళవారం నూక పల్లి సింగిల్ విండో చైర్మన్ బాధ్యతలు చేపట్టిన నేరెళ్ల సతీష్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకుల తో కలిసి శ్రీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు సతీష్ రెడ్డి తెలిపారు, విండో చైర్మన్ గా తన నియామకానికి కృషిచేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి, ఓబులాపూర్ సర్పంచ్ గ్యాదం కుమార్, రాజారాం సర్పంచ్ గుర్రం విజయ్, మల్యాల ఉపసర్పంచ్ కటకం వినయ్, డిసిసి ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, వీరబత్తిని ప్రతాప్, తుమ్మనపల్లి సత్యం, ముద్దం శ్రీనివాస్, నరేష్, కిషన్ రెడ్డి ,కంటే అరుణ్, మారుతి, వినయ్ రెడ్డి పాల్గొన్నారు.

సపాయి రాములు కు గౌడ సంఘం ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన పదవీ విరమణ పొందిన సపాయి రాములు కు మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతిని పురస్కరించుకొని గోపాలపట్నం గౌడ సంఘం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి : సిజిఆర్ఎఫ్ చైర్మెన్ చవాన్ జైవంత్ రావ్

రుద్రంగి ,ప్రభాతవార్త:

వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనిసిజిఆర్ఎఫ్ చైర్మెన్ చవాన్ జైవంత్ రావ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్పీడీసీఎల్ ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారవేదికను నిర్వహించిగా సిజిఆర్ఎఫ్ చైర్మెన్ చవాన్ జైవంత్ రావ్ హాజరై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని రుద్రంగి, చందుర్తి, వేములవాడ రూరల్, వేములవాడ టౌన్ మండలాలకు చెందిన సెస్ విద్యుత్ వినియోగదారులకు లూజ్ లైన్, డ్యామేజ్ ఫోల్స్, వంగిన పోల్స్, బిల్లింగ్ వంటి విద్యుత్ సమస్యల పరిష్కారం కోసంమండల కేంద్రంలో పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి సేవలోపం ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని మీ ఫిర్యాదు రాత పూర్వకంగా



సర్వీస్ కనెక్షన్ నెంబర్ మీ యొక్క పూర్తి చిరునామాతో పోస్ట్ ద్వారా గాని మేలు ద్వారా గాని వ్యక్తిగతంగా గాని వాట్సాప్ గాని ఆఫీసు కు పంపగలరని ఎలాంటి రుసుములు చెల్లించనక్కర్లేదని, ఫిర్యాదుదారుల నుంచి మరింత వివరములు తెలుసుకొనుటకు అవసరమైన యెడల ఫోరం సభ్యులు మీ వద్దకే వచ్చి సమస్యల పరిష్కారానికి కావలసిన వివరములు సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మెంబర్ పి. శ్రీనివాస్, డిఈ వెంకటరమణ, ఏడి గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, రైతులు పాల్గొన్నారు.

బోయిన్ పల్లి లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



బహుజన చక్రవర్తి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ చరిత్రలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376వ జయంతి వేడుకలు మండల కేంద్రము లోని బోయినపల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొఘల్ పాలనకు వ్యతిరేకంగా ధిక్కార స్వరాన్ని వినిపించి, గోల్కొండ కోటను జయించిన ధీరుడు, శౌర్యానికి ప్రతీక మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గౌడ కత్తి పదును శత్రువులకు రుచి చూపించి, ఆనాడే స్వరాజ్య పాలనకు పునాది వేశారు. ఈ సందర్భంగా మండలం గౌడ సంఘం అధ్యక్షులు మరియు స్తంభంపల్లి సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ మనల్ని మనమే పరిపాలించుకోవాలి అనే స్ఫూర్తి ని సమాజానికి అందించిన గొప్ప మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.ఆయన మనగౌడ జాతిలో జన్మించడం మనందరికీ గర్వకారణం.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, గౌడ కులస్తులందరం ఏకతాటిపై నిలిచి మన ఐక్యతను చాటుదాం. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మరియు అన్ని రంగాల్లో ముందుకు సాగుదాం, బహుజన రాజ్యాధికార సాధన కోసం ఐక్యంగా అడుగులు వేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్ నల్ల మోహన్, ఉప సర్పంచ్ మెరుపుల చందన జలేందర్ గౌడ్, గుడి రవిందర్ రెడ్డి హాజరై మండల గౌడ సంఘం అభివృద్ధి మరియు మండల కేంద్రము లో శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు కు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల గౌడ సంఘం జిల్లా కార్యదర్శి నాగుల సాంబయ్య గౌడ్, ఉపాధ్యక్షులు విక్కుర్తి ఆంజనేయులు గౌడ్, కొండ కనకయ్య గౌడ్,పులి హన్మండ్లు గౌడ్, బుర్ర గోపాల్ గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రదాన కార్యదర్శి నాగుల శ్రీనివాస్ గౌడ్, కొశాదికారి మెరుపుల గంగాధర్ గౌడ్ , పులి లక్ష్ మ్ణ గౌడ్, పులి భూమయ్య గౌడ్, నల్లగోండ అనిల్ గౌడ్ , కొండ ఎల్లయ్య గౌడ్ ,బాలసాని శ్రీనివాస్ గౌడ్, గోనెల రాజేశం గౌడ్, గడ్డం లచ్చయ్య గౌడ్ , బుర్ర లచ్చయ్య గౌడ్, బోయిని మల్లేశం, శ్రీ పెరంబుదూరి శ్రీనివాస్, సిరిపురం నారాయణ, పెగ్గర్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

చందుర్తి , ప్రభాతవార్త :



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యం లో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేడీసీసీ బ్యాంకు మేనేజర్ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మేనేజర్ అజయ్ మాట్లాడుతూ రైతులకు పంట రుణాల మంజూరు, రుణమాఫీ, డిజిటల్ లావాదేవీలు, పొదుపు ఖాతాలు.బీమా పథకాల గురించి అవగాహన కల్పించారు. అలాగే ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు. పెట్టుబడుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కపిల్ల శంకర్ ఉపసర్పంచ్. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లపు దివాకర్, వార్డు సభ్యులు రైతులు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముప్పు పరిహారం అందినా కదలని పలువురు రైతులు

తీవ్ర నిరక్ష్యం వహిస్తున్న రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు

వివాదాస్పదంగా మారిన దేశాయి పల్లి వ్యవహారం

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గతంలో మిడ్ మానేరు కాలువ నిర్మాణ ప్రాజెక్టు కోసం స్థల సేకరణ జరుపగా దానిలో అర్హులైన రైతులకు ముప్పు పరిహారం అందజేశారు. ముప్పు పరిహారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున నాడు అందినా కూడా ఇప్పటికీ అధికారులను ప్రజా ప్రతినిధులతో మేనేజ్ చేసుకుంటూ పలువురు రైతులు పరిహారం అందిన చోటే యథాస్థితిలో ఉంటున్నారని పలువురు గ్రామస్తులు వాపోయారు. గతంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించి ఇక్కడి నుండి వెళ్లిపోవాలని ఆదేశాలు ఇచ్చినా కూడా వారు అక్కడే తిష్ట వేసుకొని ఉంటున్నారని తక్షణమే వారి పట్లచర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిరక్ష్యం వీడి పరిహారం పొందిన అందరి రైతులను ఒకే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు

గత పదేళ్లలో జరగని అభివృద్ధి ఇప్పుడు చొప్పదండిలో జరుగుతోంది

జాగిరి వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇన్చార్జ్

బోయిన్‌పల్లి , ప్రభాతవార్త :

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ జాగిరి వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో జరగని అనేక అభివృద్ధి పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురించి విమర్శలు చేసే ముందు, గతంలో ఎన్ని అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, 2029లో కూడా కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చొప్పదండిలో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరవేసి, భారీ మెజార్టీతో మేడిపల్లి సత్యం విజయం సాధిస్తారని అన్నారు.ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

- అమ్మవారిని దర్శించుకున్న 20 వేలమంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులుతీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మ కు భక్తులు ఒడిబియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు.బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్ లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. దాదాపు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.అమ్మవారి దర్శనానికి 4 గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

చందుర్తి , ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ సంఘం నాయకులు అన్నారు.చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కటకం మల్లేశం. గౌడ సంఘం అధ్యక్షులు కాసారపు లక్ష్మి రాజం గౌడ్ నాయకులు బుర్ర వెంకట్ గౌడ్. వికృతి ఎల్లయ్య గౌడ్. కొండ లక్ష మ్ణ గౌడ్. కాసారపు రాములు గౌడ్. భైరగోని దేవయ్య. బుర్ర శ్రీనివాస్. పల్లి సతీస్ గౌడ్.తాళ్ల పల్లి కాశీనాథం గౌడ్. కాసారపు ఆంజనేయులు. పల్లి మల్లేశం గౌడ్ . పల్లి రాములు. నేరళ్ల స్వామి. భైరగోని దేవయ్య సందీప్. బుర్ర శ్రీకాంత్ గౌడ్, శ్రావణ్ గౌడ్ తో పాటు వివిధ పార్టీ నాయకులు మల్యాల గంగనర్స య్య . బింగి స్వామి. అంబాల దాసు. కటకం చంద్రయ్య. రామస్వామి. మ్యాకల హనుమంతు తదితరులు పాల్గొన్నారు,

చందుర్తిలో మేకల అపహరణ

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రం శివారులోని మోత్కురావుపేట వెళ్లే రహదారిలో ఓ మేకల కాపరి చెందిన 4 మేకలను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి అపహరించారు. గ్రామస్తుల కథనం ప్రకారం మండల కేంద్రం చెందిన కోన రవి అనే మేకల కాపరి తనకున్న 20 మేకలను పొలం వద్ద ఉన్న మేకల షెడ్డులో ఉంచగా భోజనం చేసేందుకు ఇంటికి వచ్చాడు. సోమవారం సాయంత్రం మేకల మంద వద్దకు వెళ్లి చూసేసరికి నాలుగు మేకలని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. మేకల విలువ రూ.60,000 వరకు ఉంటుందని తెలిపారు.

మంత్రుల పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:

మంథని నియోజకవర్గం కేంద్రంలో బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ఇతర మంత్రులు పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మంథని పట్టణంలో పర్యటించిన కలెక్టర్ గంగపురిలో నేడు భూమిపూజ చేయనున్న న్యాక్ భవన నిర్మాణ స్థలాన్ని, బస్సు డిపో సమీపంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రాంతాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మంథనిలో న్యాక్ భవన నిర్మాణానికి భూమిపూజతో పాటు రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రుల పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేసి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మంథని పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని, మంత్రులు పర్యటించే మార్గాలను ముందుగానే పరిశీలించి ఎలాంటి ఆటంకాలు లేకుండా రోడ్లు, పరిసరాలను క్లియర్ చేయాలని సూచించారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు



నిర్ణీత సమయానికి జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల నిర్వహణలో సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధం, వాహనాల పార్కింగ్, బారికేడింగ్ తదితర ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ ఆ రిఫుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్న పథకాలను ఊడగొట్టాలనే కుట్రలు చేస్తున్న ప్రభుత్వం

కోర్టుల్లో కేసులు వేయించి కౌంటర్ వేయని ప్రభుత్వం

కమీషన్‌ల కోసమే కూల్చివేతలు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దోపిడికి వత్తాసు పలికే మంత్రులకు చిత్తశుద్ధి, ఉంటే పథకాలను కొల్లగొడుతున్న ముఖ్యమంత్రిని కుర్చీ దించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్ పై కాంగ్రెస్ కుట్రలకు నిరసనగా మంగళవారం మంథనిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా రాజగృహ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బారీ ర్యాలీగా వచ్చి, మహిళలు చౌరస్తాలో బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా లో ధర్నా నిర్వహించి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 130ఏండ్ల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ చేతులకు మట్టి అంటకుండా ప్రజలను ఏ విదంగా మోసం చేయాలని చూస్తుందో అర్థం అవుతుందని, ప్రజాపాలన పేరుతో కొత్త పాలనకు తెరలేపిన కాంగ్రెస్ తమకు సంబంధం లేనట్లుగానే కోర్టుల ద్వారానే పథకాలు ఆగిపోతున్నయని కొత్త తరహాలో మోసం చేస్తున్నారని ఆయన వివరించారు. యావత్తు రాష్ట్ర ప్రజలు మోసం చేయాలని 420హమీలు రాసిన చరిత్ర మంత్రి శ్రీధర్ బాబుదన్నారు. 420హమీల అమలుపై ఎన్ని సార్లు ప్రశ్నించినా ఇప్పటి వరకు జవాబు చెప్పడం లేదన్నారు. ఆనాడు ఆడబిడ్డల వద్దకు పోయిండు కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తానని హమీ ఇచ్చాడని, కానీ ఇప్పటి వరకు తులం బంగారం ఇవ్వలేదని వాపోయారు. మూడేళ్లు దగ్గర పడుతున్నా రాష్ట్రంలో ఒక్క పథకం కొత్తవి అమలు చేయకపోగా ఉన్న పథకాలు ఊడగొట్టడానికి కోర్టులో కేసులు వేయిస్తున్నారని, కేసులకు కౌంటర్‌లు కూడా వేయడం లేదన్నారు. ముఖ్యమంత్రి దోపకంలో మంత్రి వర్గం ప్రముఖ పాత్ర పోసిస్తుందని, పథకాలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి వద్ద పైసలు లేవు కానీ జూబ్లీ హిల్స్‌లో రూ.200కోట్లతో ప్యాలెస్, ఫోర్ట్‌సిటీ పేరు మీద రూ.200కోట్లతో భవనం కడుతున్నాడని, మనమడు పుట్‌బాల్ ఆడటానికి రూ.20కోట్లుతో గ్రౌండ్, మరో రూ.20కోట్లతో స్విమ్మింగ్‌పూల్ కట్టిస్తున్నాడని, వీటన్నిటిపై మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఆనాడు పేద ప్రజల సంక్షేమం కోసం గొప్పగా ఆలోచన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను అమలు చేశారని, అలాంటి గొప్ప పథకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని తో పాటు నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మంథనికి మంత్రుల రాక

మంథని ప్రభాతవార్త: మంథని పట్ట ణంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు నేడు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు అట్లూరి లక్ష్మ ణ్ కుమార్ దుద్దుల శ్రీధర్ బాబు లచే శంకుస్థాపన లు చేపట్టనున్నారు. బుధవారం ఉదయం 10:30 నిమిషాలకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి 12:00 పబ్లిక్ మీటింగ్ లో మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎస్సీ అండ్ ఎస్టీ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ లు పాల్గొననున్నారు అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటలకు మంథనిలోని గంగాపురి వద్ద న్యాక్ స్కిల్ డెవలప్మెంట్ భవనం శంకుస్థాపన కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి తో కలిసి పాల్గొననున్నారు. అనంతరం పెట్రోల్ బంక్ చౌరస్తా వద్ద 220 గంటలకు నాలుగు మండలాలకు సంబంధించి 9 గ్రామాలకు (మైదుపల్లి, ఎక్లాస్ పూర్, గుంజపడుగు, అడవి సోమన్ పల్లి, కేశనపల్లి, మచ్చుపేట, సుందిళ్ళ, కమాన్ పూర్, రాణాపూర్) సి ఎస్ ఆర్ క్రింద 9 వైకుంఠ రథాలను మంథని పెట్రోల్ బంక్ వద్ద 9 గ్రామాల సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేయ నున్నారు. అనంతరం మంథని బస్ డిపో వద్ద రూ.164 కోట్ల 64 లక్షల కు సంబంధించిన పలు రోడ్లను తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. మంథని టౌన్ లో బ్రిడ్జి రోడ్ నుండి బస్ డిపో వరకు వెడల్పు డ్రైన్ నిర్మాణానికి గాను రూ.15 కోట్లు, సెంట్రల్ లైటింగ్ కు రూ.1. 20 లక్షలు, గాంధీచౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ రూ.59 లక్షలు, అంబేద్కర్ చౌక్ నుండి ముత్యాలమ్మ టెంపుల్ వరకు రోడ్డు వెడల్పు రూ.35 లక్షలు, క్యాంప్ ఆఫీస్ రోడ్డు రూ.50 లక్షలు అదేవిధంగా ఇతర అన్ని వార్డులలోరూ.9 కోట్లతో టౌన్ లో రోడ్లు శంకుస్థాపన చేయనున్నారు. మంథని డిపో నుండి డిగ్రీ కాలేజ్ వరకు రూ.21 కోట్లు (సి ఆర్ ఎఫ్) నిధులతో శంకుస్థాపనచేయనున్నారు. మంథని డిపో నుండి గోదావరి వరకు 4 లైన్ రోడ్డు 2 కిలోమీటర్లు వెడల్పు రూ.22 కోట్లు నిధులతో శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా సూరయ్య పల్లె నుండి వయా కాకర్ల పల్లె మీదుగా సీతంపేట వరకు రోడ్డు వెడల్పు 10.8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.29 కోట్ల 94 లక్షలు నిధులతో శంకుస్థాపగుంజపడుగు నుండి వయా ఉప్పట్ల మీదుగా విలోచవరం వరకు 10.9 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 8 కోట్ల 78 లక్షలు నిధులతో శంకుస్థాపన కూనారం టు ముత్తారం రోడ్డు 18 కిలోమీటర్లు రోడ్డు రూ.36 కోట్ల 28 లక్షలు నిధులతో శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో పలు అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి నాలుగు మండలాల రేషన్ (స్మార్ట్) కార్డు పంపిణీ, కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్, మైనార్టీ కుట్టుమిషన్లు, మహిళ స్వశక్తి సంఘాలకు చెక్కుల పంపిణీ సంబంధించిన పబ్లిక్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం మంత్రులు రామగుండం నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వెళ్తారు.

మంథని వార్త

భూగర్భ జలాల పెంపుకి జలసిరి పథకం

-జిల్లా డిప్యూటీ సీఈఓ సంజీవ రావు



రామగిరి ప్రభాతవార్త భూగర్భ జలాల పెంపుకే జలసిరి పథకమని పెద్దపల్లి జిల్లా డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవ రావు అన్నారు. మంగళవారం రత్నాపూర్ గ్రామంలో రామగిరి ఖిల్లా ప్రాంతంలోని పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో కమ్యూనిటీ సోప్ ఫిట్ నిర్మాణం పనులను సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, ఎంపీడీవో బద్రి శైలజా రాణి తో కలిసి ప్రారంభించారు. వి.బి.జి రామ్.జి ఉపాధి హామీ పథకం కింద ఈ నిర్మాణం జరుగుతుంన్నారు. 12 మీటర్ల పొడవు 12 మీటర్ల వెడల్పు 2 మీటర్ల లోతుతో నిర్మాణం జరుగుతుంది. రూ.1.27 లక్షల నిధులు మెటీరియల్ కొరకు కేటాయించాగా, 260 మస్టర్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి టి.ఏ మల్కా అఖిల, సెక్రటరీ గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఖాళీల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపాల్ స్వరూప

మంథని ప్రభాతవార్త: మంథని మైనారిటీ గురుకుల పాఠశాల, బాలికల కళాశాల లో వివిధ తరగతులలో ఖాళీగా ఉన్న స్థానా లను భర్తీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. వీటిలో జూనియర్ కాలేజ్ గర్ల్స్ లో 1, 5,వ తరగతిలో ఎస్టి 1, బిసి 1, క్రిస్టియన్ మైనారిటీ 2, 6 వ తరగతిలో ఎస్టి 1, అదేవిధంగా 7 వ తరగతిలో ఎస్టీ 1, క్రిస్టియన్ మైనారిటీ 1, అదే విధంగా 8 వ తరగతిలో ఎస్టి 2, ఓసి 1, తొమ్మిదవ తరగతిలో ఎస్టి 2, ఓ సి 1 ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు. వీటితోపాటు ప్రతి తరగతిలో మైనారిటీ ఖాళీలు కొన్ని ఉన్నాయని వాటిని భర్తీ చేయుట కొరకు అర్హులైన విద్యార్థులు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:

సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి వేడుకలు రామగిరి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సెంటనరీకాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద మండల గౌడ సంఘం, బీసీ సంఘం నాయకులు, సింగరేణి గౌడ ఎంప్లాయిస్ సభ్యుల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప యోధుడని, సామాజిక సమానత్వం కోసం ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ బీసీ వర్గాల హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూదరి సత్యనారాయణ గౌడ్, మోలుమూరి శ్రీనివాస్, బొడిగె క్రాంతికుమార్ గౌడ్, మల్యాల మోహన్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, కొరకొప్పుల తులసి రామ్ గౌడ్, సతీష్ గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, బొంకూరు పోషం, రేండ్ల కుమార్, జాపతి శేఖర్, ఇరుగురాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మండల కేంద్రం గొల్లపల్లితో పాటు చిల్వాకోడూర్, రాఘవపట్నం గ్రామాల లో గౌడ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్వాకోడూర్‌లోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, గొల్లపల్లి, రాఘవపట్నం గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిలువకోడూరులో ఆయన విగ్రహానికి పూలతో అందంగా అలంకరించారు.అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. సాధారణ కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న గౌడ్ తన ధైర్యసాహసాలతో ప్రజలను ఏకం చేసి, సామాజిక రుగ్మతలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరుడిగా, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప యోధుడిగా ఆయనను కొనియాడారు.ఈ కార్యక్రమాల లో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, గొల్లపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గుండ గంగాధర్ గౌడ్, చిల్వాకోడూర్ గౌడ సంఘం అధ్యక్షులు తాండ్ర చెన్నయ్య, రాఘవపట్నం గౌడ సంఘం అధ్యక్షులు కాసారపు ప్రవీణ్ గౌడ్, గొల్లపల్లి గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి పొలాస గంగాధర్,గౌడ సంఘం మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రఫీలో
ధర్మపురి యువకుడి ప్రతిభ
-నేడు అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

ధర్మపురి,ప్రభాతవార్త:



వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రఫీలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ ధర్మపురికి చెందిన యువ ఫోటోగ్రాఫర్ వడ్లూరి సాత్విక్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో సాత్విక్ తీసిన ఫోటో ఉత్తమ చిత్రంగా ఎంపికై ప్రదర్శనకు చోటు దక్కించుకుంది.అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అంశాన్ని ప్రతిబింబించేలా సాత్విక్ చిత్రీకరించిన జింక ఫోటో న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్, మగధీర వంటి ప్రముఖ చిత్రాలకు ఛాయాగ్రాహకుడిగా పనిచేసిన సెంథిల్‌తో పాటు పలువురు అంతర్జాతీయ స్థాయి ఫోటోగ్రాఫర్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ఈ పోటీల్లో సాత్విక్ ఫోటోకు ఉత్తమ చిత్రంగా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఆయనకు ఉత్తమ ఫోటో సర్టిఫికెట్‌తో పాటు ప్రముఖుల నుంచి ప్రశంసలు లభించాయి.తండ్రి బాటలో తనయుడు..సాత్విక్ తండ్రి వడ్లూరి రవీందర్ సైతం జాతీయ, రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొని పలు అవార్డులు అందుకున్నారు. తండ్రి నుంచి ఫోటోగ్రఫీపై ఆసక్తిని పెంచుకున్న సాత్విక్ ప్రస్తుతం వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రఫీపై ప్రత్యేక దృష్టి సారించి అరుదైన దృశ్యాలను తన కెమెరాలో బంధిస్తున్నారు. ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించేలా ఆయన తీస్తున్న చిత్రాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. యువ ఫోటోగ్రాఫర్‌గా తాను మరిన్ని విజయాలు సాధించాలని స్థానికులు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వారు ఆకాంక్షిస్తున్నారు.





ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

పెగడపల్లి, ప్రభాతవార్త

మండల కేంద్రంలో మండల గౌడ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ క్షత్రియులకే కత్తి పట్టే హక్కు ఉందన్న నాటి భావనను మార్చి, సామాన్యులు సైతం పోరాటం చేయగలరని చాటిన మహాయోధుడిగా పాపన్న గౌడ్ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాముల గౌడ్, మండల గౌడ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు నాగుల రాజశేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు ముంజ మధు గౌడ్, చంద్రశేఖర్, గంగాధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బొమ్మిన స్వామి, ఆనందం, నరేందర్ రెడ్డి, సాయిని రవీందర్, ప్రభాకర్ గౌడ్, తిరుపతి నాయక్, రహీం, కరుణాకర్ రెడ్డి, ఎలకటూరి రవి, రమేష్ నాయక్, అజయ్, బాలుసాని కిషన్ గౌడ్, మొండయ్య గౌడ్, లచ్చ గౌడ్, మల్లేశం గౌడ్, ముని గౌడ్, శ్రీను గౌడ్, రాజు గౌడ్, భాస్కర్ గౌడ్, శంకర్ గౌడ్, రవి గౌడ్, బాబు, ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సారంగాపూర్, ప్రభాత వార్త : సారంగాపూర్ మండలంలోని లచ్చక్కపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుల వద్ద నుంచి రూ.18,550 నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.అరెస్టయిన వారిలో ఎ1 శీలం శంకర్, ఎ2 పల్లపు నాగరాజు, ఎ3 పల్లపు సతీష్, ఎ4 అలెపు రఘు, ఠి5 పోగుల ఎల్లారెడ్డి ఉన్నారు. వీరంతా వడ్డెర కాలనీకి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప రమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్షా అభియాన్ లో భాగంగా చేపట్టిన ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్‌బుక్కులను పంపిణీ చేశారు.ఇటీవల కళాశాలకు వచ్చిన ఈ నోట్ పుస్తకాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.రమేష్ బాబు, కళాశాల ప్రిన్సి పాల్ డి.నాగభూషణంల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.వివిధ గ్రూపుల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న 258 మంది విద్యార్థులు ఈ నోట్‌బుక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ లైబ్రేరియన్ బి.శ్రీహరితో పాటు అధ్యాపకులు శ్రీనివాస్, కృష్ణమోహన్, యాకూబ్,నరేందర్, కుమార్,రాజేశ్వరి,సుష్మ, విజయేం ద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే పిచికారీ

గొల్లపల్లి, ఆగస్టు 17 (ప్రభాతవార్త):



వర్షాకాలంలో దోమల ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటి నివారణకు గొల్లపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని వివిధ వీధుల్లో ఫాగింగ్ స్ప్రే ద్వారా దోమల నివారణ మందును పిచికారీ చేశారు.ఇటీవల కొంతకాలంగా గ్రామంలో దోమల బెడద పెరగడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని వీధుల్లో ఫాగింగ్ స్ప్రే ద్వారా దోమల నివారణ మందును పిచికారీ చేయించినట్లు సర్పంచ్ నల్ల నీరజ సతీష్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బుగ్గారం కేజీబీవీలో అతిథి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

బుగ్గారం ప్రభాతవార్త ధర్మపురి పట్టణంలో నిర్వహించబడుతున్న బుగ్గారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ ఆర్ పద్మ తెలిపారు. ప్రస్తుతం ఇంగ్లీష్1, ఫిజికల్ సైన్స్ 1, బయోసైన్స్ 1 సోషల్ స్టడీస్1 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణతతో పాటు బి.ఎడ్ మరియు టెట్ కలిగి ఉండి బోధన అనుభవం గలవారు అర్హులు ఈ పోస్టులకు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపది కన భర్తీ చేయబడతాయి ఆసక్తిగల మహిళ అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాల కాపీలతో ఈ నెల 19వ తేదీ నుండి 21 వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ధర్మపురిలో ఉన్నటువంటి బుగ్గారం కేజీబీవీలో దరఖాస్తు చేసుకోగలరు వివరాలకు 949 004 15 30, 9989554067, 9346552698 గల నెంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు.

నానో యూరియా వాడకంతో అధిక లాభాలు

గొల్లపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త):

నానో యూరియాను వినియోగించడం ద్వారా పంటల్లో నత్రజని లోపాన్ని సమర్థవంతంగా నివారించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకొని రైతులు అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి కరుణ తెలిపారు.మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో రైతులకు నానో యూరియా వినియోగం, దాని వల్ల కలిగే ప్రయోజనాలపై ఆమె అవగాహన కల్పించారు. నానో యూరియా వాడకం వల్ల భూసారం మెరుగుపడి, పంటలలో పోషకాలు సమర్థవంతంగా అందడంతో అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని, అలాగే రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం నేలలోని సూక్ష్మ జీవుల సమతుల్యతను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి,ఉపసర్పంచ్ మామిడిపెల్లి శ్రీమతి రమేష్,వార్డు సభ్యులు బంగుడపు రాజిరెడ్డి,బంగుడపు తిరుపతి, జంగిలి వంశీ,బొలిశెట్టి రాజిరెడ్డి, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



నేషనల్ హైవే నిర్మాణ పనులకు ఆటంకాలు రాకుండా సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- టైటిల్ క్లియర్ ఉన్న రైతులకు పరిహారం చెల్లింపులు పూర్తి చేయాలి
- నేషనల్ హైవే నిర్మాణం పనులపై సమీక్ష, పోతారం వద్ద పనుల పరిశీలన

ముత్తారం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



మంచిర్యాల-వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం ముత్తారం తహసిల్దార్ కార్యాలయంలో నేషనల్ హైవే నిర్మాణ పనుల పురోగతి, భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మంచిర్యాల-వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులకు సంబంధించి నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల సమస్యల కారణంగా క్షేత్రస్థాయిలో పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నట్లు నేషనల్ హైవే అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. పోతారం, సర్వారం, ఓడేడు, లక్కారం ప్రాంతాలకు చెందిన రైతులు, నిర్వాసితులతో సమావేశంలో చర్చించిన కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టైటిల్ క్లియర్‌గా ఉన్న రైతులకు సంబంధించి పరిహారం చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు తదితర అంశాల్లో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను రైతులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు, నిర్వాసితులకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, సమస్యల కారణంగా జాతీయ రహదారి నిర్మాణ పనులు నిలిచిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులకు నేషనల్ హైవే నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో జరుగుతున్న నేషనల్ హైవే నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు, నిర్వాసితులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ నిర్మాణ పనులు సజావుగా కొనసాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని ఆర్డిఓ సురేష్, నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్, ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు, పోతారం, సర్వారం, ఓడేడు, లక్కారం ప్రాంతాల రైతులు, నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 15 వరకు కునారం ఆర్ఓబీ పూర్తి చేయాలి

సమీక్షిత కలెక్టరేట్‌లో భూ సేకరణపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష

భూ సేకరణపై రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేస్తూ సమస్యలను పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అక్టోబర్ 15 వరకు కునారం ఆర్ఓబీ పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములతో కలిసి అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు, కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణను నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. భూ యజమానుల సమస్యలు, రికార్డుల పరిశీలన మరియు పరిహారం చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ సజావుగా సాగేందుకు భూ యజమానులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం అనంతరం కూనారం ఆర్ఓబీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్టోబర్ 15 నాటికి రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి వాహనాల రాకపోకలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు బి. గంగయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నూకపల్లి అర్బన్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా నూకపల్లి అర్బన్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన స్థలాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. కాలనీలో పాఠశాల, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం నూకపల్లి అర్బన్ కాలనీలోని డబుల్ బెడ్‌రూమ్ (2 బి హెచ్ కే) ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇళ్ల చుట్టుపక్కల పేరుకుపోయిన చెత్త, డ్రైనేజీలు, పిచ్చి మొక్కలు, గడ్డి తదితరాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూనూకపల్లి అర్బన్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. పాఠశాల, అంగన్వాడీ భవనాల ఏర్పాటుతో స్థానిక ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. కాలనీలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూనూకపల్లి అర్బన్ కాలనీలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాల, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను పరిశీలించి, తదుపరి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచడంతో పాటు పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల పనులను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజ గౌడ్, హౌసింగ్ డి ఈ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తమ అధికారుల ఎంపికలో అవకతవకలు

- కొందరీ ఉద్యోగులకు దక్కని గౌరవం
- ఉత్సాహంగా పని చేసే ఉద్యోగులకు మొండి చేయి
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు
- అసహనం వ్యక్తం చేస్తున్న పలువురు ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం ఉద్యోగుల పనితీరు నిదర్శనానికి గుర్తుగా ఇచ్చే అవార్డులు, ప్రశంస పత్రాలు, విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసే వారిని పక్కన పెట్టి సక్రమంగా విధులు నిర్వహించని ఉద్యోగులకు అవార్డులు ప్రశంస పాత్రలు ఇవ్వడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 80 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన జాతీయ పథకావిష్కరణలో ముఖ్య అతిథిగా రాష్ట్రమంత్రి అజారుద్దీన్ పాల్గొన్నారు. అందులో భాగంగా జిల్లాలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి అవార్డులు ప్రశంస పత్రాలు అందజేశారు. కాగా జిల్లాలో ఉత్తమ అధికారులుగా 287 మంది ఉద్యోగులను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో చాలావరకు అవక తవకలు జరిగాయని పలువురు విమర్శిస్తున్నారు. ఉత్తమ అధికారుల ఎంపిక విషయంలో ఎలాంటి నిబంధనాలతో ఎంపిక చేశారని, విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులను ఎంపిక చేయకపోవడం ఏమిటి అని పలువురు అధికారులు గుసగుసలాడుతున్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసిన విషయంలో ఐదు నుండి ఎనిమిది డిపార్ట్మెంట్ల లోని ఉద్యోగులు అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం,బాధ్యతాయుతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించకపోవడం, అ డిపార్ట్మెంట్ హైదరాబాద్ నుండి ఉన్నత అధికారుల నుండి విమర్శలు ఎదుర్కోవడం ఇలా అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు పదిమంది ఉద్యోగులకు అవార్డులు ప్రశంస పత్రాలు ఇవ్వడంపై జిల్లాలో పలువురు ఉద్యోగులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అసలు ఈ ఎంపిక ఎలా జరిగింది ఇందులో ఎవరున్నారు ఎవరి ప్రోత్సాహంతో ఎంపికలు జరుగాయని పలువురు ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక లిస్ట్ ఈనెల 14 రాత్రి పూర్తికాగా, అనంతరం ఈనెల 15 ఉదయం మరికొంతమంది అధికారుల పేర్లు నమోదు చేయడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతి కార్యక్రమంలో పాల్గొంటున్నా ఎంపీడీవో ఉద్యోగులను గుర్తించకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు గ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 20 మండలాలు ఉండగా ఆయా మండలాల్లో ప్రభుత్వ పథకాల ప్రచారం గాని, ప్రభుత్వ నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలలో అర్హులను గుర్తించడం గాని, అంతేకాకుండా అనేక సందర్భాలలో అధికారికంగా ప్రభుత్వ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు ఎంపీడీవో లే కీలక పాత్ర పోషిస్తూ సమావేశాలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తారు. వారి సేవలను ఉపయోగించుకుంటూ, వారిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించకపోవడం ఎంత వరకు సమంజసం అని పలువురు గుసగుసలాడుతున్నారు. జిల్లాలో ఒక్క ఎంపీడీవోలను ఉత్తమ అధికారులుగా గుర్తించకపోవడం పనిచేసే ఉద్యో గుళ్లను పక్కనపెట్టి, బాధ్యతాయుతంగా పనిచేయని ఉద్యోగులను ఉత్తమ అధికారులుగా గుర్తించి ప్రశంస పత్రాలు అందజేయడం సమంజసం కాదని కొందరు అధికారులు ప్రశ్నిస్తున్నారు. స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగులను గుర్తించడం మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం సక్రమంగా ఉన్నప్పటికీ బాధ్యతతో పనిచేసే విధి నిర్వహణ లో అంకితభావంతో సేవలు అందిస్తున్న ఉద్యోగులను మరిచి అవినీతి ఆక్రమాల కు విధులలో నిరక్ష్యం వహిస్తున్న కొందరు ఉద్యోగులకు ప్ర శంషా పత్రాలు అందజేయడం సమంజసం కాదని పలువురు విమర్శిస్తున్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుక

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, రేణికుంట గ్రామం లో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వ ర్యం లో శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు గౌడ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.అనంతరం స్వీట్ పంపిణి చేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కొర్రి వంశీ, కనపర్తి చంద్రశేఖర్, బోయిని సతీషగౌడ్,సంఘం అధ్యక్షులు బొంగాని వీరయ్య,న్యాలం రాములు, గౌడ నాయకులు బొంగాని రాజు, బొంగాని రమేష్ బుర్ర అంజయ్య, పొన్నం అనిల్ గౌడ్, మాచర్ల అంజయ్య గౌడ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

వైభవంగా సర్దార్ సర్వాయి 376 పాపన్న గౌడ్ జయంతి వేడుక

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, రేణికుంట గ్రామం లో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యం లో శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు గౌడ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్ పంపిణి చేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కొర్రి వంశీ, కనపర్తి చంద్రశేఖర్, బోయిని సతీషగౌడ్,సంఘం అధ్యక్షులు బొంగాని వీరయ్య,న్యాలం రాములు, గౌడ నాయకులు బొంగాని రాజు, బొంగాని రమేష్ బుర్ర అంజయ్య, పొన్నం అనిల్ గౌడ్, మాచర్ల అంజయ్య గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

2014 కటాఫ్ నిబంధన ఎత్తివేయాలి

జిల్లా కలెక్టర్ కు బీడీ కార్మికుల వినతి పత్రం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీడీ కార్మికులు మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.బీడీ పరిశ్రమపై జీఎస్టీ పెంపు,ప్రభుత్వం విధించిన పలు ఆంక్షల కారణంగా రోజువారీ పని దినాలు గణనీయంగా తగ్గిపోయాయని,దీంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో సాగించిన పోరాటాల ఫలితంగా బీడీ కార్మికులకు నెలకు 2,016 జీవన భృతి లభించినప్పటికీ,2014 కటాఫ్ తేదీ నిబంధన వల్ల నేటికీ సుమారు 50 శాతం మంది అర్హులైన కార్మికులు ఈ ప్రయోజనానికి దూరమయ్యారని వినతిపత్రంలో పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం ఆసరా,చేయూత పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నప్పటికీ,ఆన్‌లైన్ పోర్టల్‌లో బీడీ కార్మికుల జీవన భృతికి సంబంధించిన వివరాలు కనిపించకపోవడంతో అధికారులు దరఖాస్తులను తీసుకోవడం లేదని వివరించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 2014 కటాఫ్ నిబంధనను వెంటనే ఎత్తివేసి, అర్హత ఉన్న ప్రతి బీడీ కార్మికుడికి పింఛన్ సాయం అందించాలని కోరారు.అలాగే ఆన్‌లైన్‌లో బీడీ కార్మికుల వివరాలను నమోదు చేసి దరఖాస్తులు స్వీకరించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అనవసర నిబంధనలు,ఆంక్షలు లేకుండా చేయూత పథకం కింద నెలవారీ జీవన భృతి అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కార్మికులు జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు.



సర్వ శిక్షా అభియాన్ లో భాగంగా 258 మంది ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్షా అభియాన్ లో భాగంగా చేపట్టిన ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్‌బుక్కులను పంపిణీ చేశారు.ఇటీవల కళాశాలకు వచ్చిన ఈ నోట్ పుస్తకాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డి.నాగభూషణంల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.వివిధ గ్రూపుల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న 258 మంది విద్యార్థులు ఈ నోట్‌బుక్కులను అందుకోగా,ఈ సందర్భంగా డి.ఐ.ఈ.ఓ వై. రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు రోజువారీ పాఠ్యాంశాలను క్రమం తప్పకుండా నోట్ పుస్తకాలలో రాసుకుంటూ,వాటిని సరిగ్గా వినియోగించుకుని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ లైబ్రేరియన్ బి.శ్రీహరితో పాటు అధ్యాపకులు శ్రీనివాస్,కృష్ణమోహన్, యాకూబ్,నరేందర్,కుమార్, రాజేశ్వరి,సుష్మ, విజయేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆచరణాత్మక బోధనే లక్ష్యంగా అధ్యాపకులకు శిక్షణ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నూతనంగా ప్రవేశపెడుతున్న ఇంటర్నల్ అసెస్మెంట్ విధానంపై ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది.ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులలో ఆచరణాత్మకమైన,గుణాత్మకమైన మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ఈ శిక్షణను ఏర్పాటు చేశారు.మూడవ విడతగా మ్యాథమెటిక్స్, హిందీ సబ్జెక్టులకు సంబంధించి జరుగుతున్న ఈ కార్యక్రమంలో బోర్డు సమకూర్చిన డిజిటల్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా సీనియర్ అధ్యాపకులు, డిఆర్పీలు శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి వై.రమేష్ బాబు,కళాశాల ప్రిన్సిపల్ డి. నాగభూషణం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ బాబు మాట్లాడుతూ, అధ్యాపకులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను పెంపొందించుకుంటూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను,అభిరుచులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రవేశపెడుతున్న ఇంటర్నల్ అసెస్మెంట్ విధానాన్ని విద్యార్థులకు సమగ్రంగా వివరించి, రాబోయే పరీక్షల్లో వారు మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుండి 27 మంది అధ్యాపకులు, నలుగురు డిఆర్పీలు పాల్గొన్నారు.

విజయవంతమైన ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినుల రాష్ట్రస్థాయి జిజ్ఞాస విద్యార్థి అధ్యయన ప్రాజెక్ట్ ప్రదర్శన





జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), జగిత్యాల హిందీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జిజ్ఞాస విద్యార్థి అధ్యయన ప్రాజెక్ట్!!రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికై, మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) సెమినార్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రదర్శనలో విజయవంతంగా పాల్గొంది."హిందీ ఔర్ తెలుగు మే సమాన్ ఉచ్చారణ్ వాలే భిన్నార్థీ శబ్ద్ : విశ్లేషణాత్మక అధ్యయన్" అనే అంశంపై రూపొందించిన ఈ ప్రాజెక్ట్‌ను బి.ఏ., బి.కాం. కోర్సులకు చెందిన ఐదుగురు విద్యార్థినులు ప్రదర్శించారు.ప్రాజెక్ట్‌లో మెహక్ భాను, నబీలా షఫీన్, షైమా నాజ్, పూనం రాజ్‌పురోహిత్, అదీనా మెహక్ పాల్గొని, హిందీ-తెలుగు భాషల్లో సమాన ఉచ్చారణ కలిగి భిన్నార్థాలను కలిగిన పదాలను విశ్లేషణాత్మకంగా వివరించారు. విద్యార్థినుల ప్రదర్శనను న్యాయనిర్ణేతలు పరిశీలించారు.ప్రదర్శన విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థినులకు మరియు డిగ్రీ కళాశాల విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.ఎస్. రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ పి. బాల భాస్కర్, సమన్వయ అధికారి రాజేంద్ర ప్రసాద్ మరియు న్యాయనిర్ణేతలు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ప్రో. టి. ప్రమోద్ కుమార్, డా. చంద్రయ్య, స్టాఫ్ సెక్రటరీ డా. సంగీత రాణి మరియు అధ్యాపక సిబ్బంది విద్యార్థినులను, జిజ్ఞాస ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ ప్రొఫెసర్ వి వరప్రసాద్ ను అభినందించారు.

గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు అరుణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



17 వ శాతాబ్దంలోనే సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలను ఏకం చేసి తన పోరాటానికి పునాది గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ అన్నారు.మంగళవారం జగిత్యాలలో లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అరుణ, ఉద్యోగులతో కలిసి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూసర్దార్ సర్వాయి పాపన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పార్చుకున్నారని ఆమే కొనియాడారు.ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగ సంఘం నాయకులు ఉమ్మడి నారాయణ, చిర్ర సతీష్ కుమార్, భాగ్య, శ్రీనివాస్,తదితరులున్నారు.

కల్లెడ గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పాపన్న గౌడ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజన సమతా రాజ్య స్థాపన కోసం,పేదల సంక్షేమం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటాలు అమోఘమని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పరుశురాం గౌడ్,పాక్స్ చైర్మన్ సందీప్ రావు, వార్డు మెంబెర్లు ఎల్లయ్య,సత్యనారాయణ, నేరెళ్ల గంగాధర్,గౌడ సంఘం నాయకులు,గ్రామ ప్రముఖులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి భారాస పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి గారు మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ...సర్వాయి పాపన్న గారు సాధారణ గీత కుటుంబంలో జన్మించినప్పటికీ భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా పెట్టుబడిదారుల విధానాలకు వ్యతిరేకంగా బహుజన సమాజాన్ని స్థాపించాలనే లక్ష్యంతోని ఒక పోరాట యోధునిగా మారినాడు కిలాసాపూర్ కేంద్రంగా ఒక కోట ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటపై జెండా ఎగరవేసినాడన్నారు.



వైభవంగా సర్దార్ సర్వాయి 376 పాపన్న గౌడ్ జయంతి వేడుక



తిమ్మాపూర్, ప్రభాత వార్త :తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, రేణికుంట గ్రామం లో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యం లో శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు గౌడ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్ పంపిణి చేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కొర్రి వంశీ, కనపర్తి చంద్రశేఖర్, బోయిని సతీషగౌడ్,సంఘం అధ్యక్షులు బొంగాని వీరయ్య,న్యాలం రాములు, గౌడ నాయకులు బొంగాని రాజు, బొంగాని రమేష్ బుర్ర అంజయ్య, పొన్నం అనిల్ గౌడ్, మాచర్ల అంజయ్య గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

ఓటమి గుణపాఠం నేర్పుతుంది

విద్యార్థులు తప్పొప్పులు సవరించుకొని ముందుకు సాగాలి

మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్



రామగిరి ప్రభాతవార్త ఓటమి గుణపాఠం నేర్పుతుందని, విజయానికి ఓటమి నాంది అనే విషయాన్ని ప్రతి విద్యార్థి గ్రహించాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి, విష్ణువర్ధన్ అన్నారు. మందని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 36 గంటల పాటు నిర్వహించే జాతీయ స్థాయి వ్యాకథాన్ ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ హ్యాకథాన్ ప్రారంభించి మాట్లాడుతూ తప్పులను సవరించుకొని ముందుకు సాగాలన్నారు. బయట జరిగే ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. హక్యథాన్ కు చక్కటి స్పందన రావడం పట్ల ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారు. వ్యాకథాన్ లో మొత్తం 45 టిం్లో 188 మంది, బయటి కళాశాలల నుంచి 45 మంది మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం. కళాశాల ఆవరణలో ఆన్లైన్ పద్ధతిలో జరిగిన హ్యాకథాన్ లో ఎఐ అండ్ డిటాసైన్స్, ఇండస్ట్రీయల్ ఆటోమేషన్, డిజిస్టర్ మేనేజ్మెంట్, హెల్త్కేర్, ఎనర్జీ, స్మార్ట్ సిటీలు, వ్యవసాయం, పర్యావరణం, మైనింగ్ అండ్ సిద్ధి ప్రాజెక్టులను సమర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, కన్వీనర్ డాక్టర్ ఏ తిరుపతి ప్యాకల్టీ కోఆర్డినేటర్స్ శ్రీనివాస్ రామ్, ఎన్ వంశీకృష్ణ, వి నవ్య, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ ఎన్ సాయిశ్రీజ, ఎం వికాస్ పాల్గొన్నారు.

జలసిరి కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించిన జడ్పీ సీఈవో

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జెడ్పి సీఈవో ఆకుల సంజీవరావు జలసిరిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిజీ రాంజీ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శులతో జలసిరిపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామపంచాతీలలో ఇప్పటివరకు మంజూరు వివరాలు,గుర్తించిన పనుల పర్యవేక్షణ సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ బద్రి. శైలజరాణి, యం.పి. ఓ, యం. సమ్మి రెడ్డి, సూపరింటెండెంట్ దేవరకొండ ఉమేష్ సీనియర్ అసిస్టెంట్ యస్.రామకృష్ణ మరియు పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.



సుందిళ్ల లక్ష్మీ నరసింహ స్వామి హుండీ ఆదాయం 9 లక్షల,43 వేల రూపాయలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సుప్రసిద్ధ దేవాలయమైన సుందిళ్లలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం 9, లక్షల43, వేల622 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ కోర కోప్పుల సత్యనారాయణ గౌడ్ ఈవో రాజకుమార్ తెలిపారు.రామగిరి మండలం, సుందిళ్ల గ్రామం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారి సన్నిధిలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో మొత్తం రూ. 9,43,622/రూపాయల ఆదాయం లభించింది. దేవస్థానానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తుల రాక పెరగడంతో హుండీ ఆదాయం కూడా పెరుగుతోందని దేవస్థాన అధికారులు, పాలకవర్గం తెలిపారు..ఈ లెక్కింపు కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ దేవాదాయ శాఖ పరిశీలకులు ఆర్. ప్రవీణ్, దేవస్థాన చైర్మన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్, ధర్మకర్తల మండలి సభ్యులు రేకుంట్ల రవి, శ్రీనివాసరావు, సమ్మయ్య, జనగామ హేమలత, అర్చకులు రుద్రపట్ల జయంతి శర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు కూడా లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

రామగిరి ప్రభాతవార్త



రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు మంగళవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 239 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 204 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 55 మంది ఉద్యోగులు హాజరై, 44 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం యం. రామ్మోహన్, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, సివిల్ విభాగం అధికారి మనోజ్, ఎస్టేట్స్ విభాగం అధికారిని శ్యామల, డివై పియం ఎన్.వంశీధర్, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య రెడ్డి, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను తప్పు పట్టించడం మానుకోండి.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.



వీణవంక, ప్రభాత వార్త: కళ్యాణ లక్ష్మి, షాదిముభారాక్ పథకాలపై హై కోర్టులో కొనసాగుతున్న ప్రక్రియను బి ఆర్ ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకోకుండా ముఖ్య మంత్రిపై కుట్రగా చిత్రీకరించడం,రాజకీయ దుష్ప్రచారం చేయడం తప్ప మరొకటి కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ.మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ లు మంగళ వారం విమర్శించారు. కోర్టులో కేసు ఉన్నప్పుడు ప్రభుత్వం న్యాస్థానంలో తన వాదనను సమర్థవంతంగా వినిపించాల్సి ఉంటుందని, అయితే న్యాయ ప్రక్రియను రాజకీయంగా వక్రీకరించి ,పేద ఆడబిడ్డలను భయపెట్టడం ,ప్రజలను రెచ్చ గొట్టడడం మానుకోవాలని వారు బి ఆర్ ఎస్ నేతలకు హితవు పలికారు.

భారత్ పశుధన్ పోర్టల్‌లో ప్రతి పశువుకు సంబంధించిన సమగ్ర వివరాలు నమోదు చేయాలి

సమీకృత కలెక్టరేట్‌లో ఎన్‌డిఎల్ ఎంఅమలుపై

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సమీజిల్లా, మండల స్థాయి కమిటీలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ అమలు తీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సంబంధిత అధికారులతో ప్రొజెక్టర్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్ డి ఎల్ ఎంను భారత్ పశుధన్ పోర్టల్ మొబైల్ యాప్ ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పశువుకు 12 అంకెల ప్రత్యేక బార్‌కోడ్ చెవి ట్యాగ్ ద్వారా డిజిటల్ గుర్తింపు కల్పించాలని, ఆ ట్యాగ్‌ను యజమాని ఆధార్ మరియు మొబైల్ నంబర్‌తో అనుసంధానించాలని సూచించారు. పశువుల జాతి, వయస్సు, లింగం, పాల ఉత్పత్తి, మరణం, గర్భధారణ తదితర సమగ్ర వివరాలతో పాటు క్రయవిక్రయాల కదలికలను కూడా పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు.అలాగే పశువులకు అందించే వ్యాక్సినేషన్, వైద్య చికిత్స, కృత్రిమ గర్భధారణ, దూడ పుట్టిన వివరాలు మరియు యజమానుల పూర్తి వ్యక్తిగత, భూమి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. గొర్రెలు, మేకల మంద నిర్వహణ, ఆరోగ్య వివరాలు, అలాగే కుక్కల నియంత్రణకు సంబంధించిన ఏబీసీ కార్యక్రమం, వ్యాధుల పర్యవేక్షణ అంశాలను యాప్‌లో పొందుపరచాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా స్థాయిలో మరియు మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ ప్రతి పశువు సమాచారం ఖచ్చితంగా నమోదయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. పశువుల ఆరోగ్యం, వ్యాధుల నియంత్రణ మరియు పాల ఉత్పత్తి సమాచారం కోసం ఈ డిజిటల్ గుర్తింపు ఎంతో ఉపయోగపడుతుందని, క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి నిరక్ష్యం లేకుండా పర్యవేక్షించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారి డా.వేణు గోపాల్ రావు, జెడ్పీ సీఈవో నరేందర్, ఇంచార్జీ డీపీవో శ్రీమాల, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, మండల పశు వైద్య అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన

పెద్దపల్లి ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కళాశాలలో శిక్షణా కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ విద్యమండలి హైదరాబాద్ ఆదేశానుసారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాయ్స్)లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన తెలిపారు. పెద్దపల్లిలో మంగళవారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ సిలబస్‌లోని మార్పులపై అవగాహన కల్పిస్తున్నామని, మూడవ విడతలో కామర్స్, జూవాలజీ సబ్జెక్టులపై ఆగస్టు 18 మరియు ఆగస్టు 19 తేదీలలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో 28 మందితో శిక్షణా కార్యక్రమం ప్రారంభం కావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన హాజరుకాగా, కోర్స్ డైరెక్టర్ బి. రవీందర్ రెడ్డి, డీఏఎంఓ శంకరయ్య, రాయకల్ ప్రిన్సిపాల్ ఎస్. నిర్మల, పెద్దపల్లి బాయ్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



8వ తరగతి విద్యార్థి సృష్టిసాయి వినూత్న ఆవిష్కరణ

- వైఫైతో జాతీయ జెండా ఎగరవేసిన బాల మేధావి
- విద్యార్థి సృష్టి సాయిని అభినందించిన మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;

చిన్న వయస్సులోనే గొప్ప ఆలోచనతో అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కాటిపెల్లి సృష్టి సాయి. సాధారణంగా తాడుతో జాతీయ జెండాను ఎగరవేయడం ఆనవాయితీ కాగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వైఫై ద్వారా జెండాను ఎగరవేసే విధానాన్ని రూపొందించాడు. చిన్న వయసులోనే సాంకేతికతపై ఆసక్తిని పెంచుకుని, తన ఆలోచనను ఆచరణలో పెట్టడం విశేషంగా నిలిచింది.వైఫై సిగ్నల్ ఆధారంగా పనిచేసే పరికరాన్ని రూపొందించి, దాని ద్వారా జెండా ఎగరవేత వ్యవస్థను నియంత్రించేలా విద్యార్థి ప్రయోగం చేశాడు. మొబైల్ లేదా ఇతర నియంత్రణ పరికరం నుంచి వైఫై ద్వారా సంకేతం పంపగానే మోటార్ పనిచేసి జాతీయ జెండా పైకి ఎగిరేలా వ్యవస్థను రూపొందించినట్లుసృష్టి సాయి తెలిపారు. .. విద్యార్థి సృష్టి సాయిని అభినందించిన మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి...సృష్టి సాయి చిన్నతనంలోనే వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేస్తున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకుమ్నాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి సోమవారం రాత్రి జమ్మికుంట లోని సృష్టి సాయి ఇంటికి వెళ్లి సృష్టి సాయి వినూత్న ఆవిష్కరణలను క్షేతస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ...జమ్మికుంట పట్టణానికి చెందిన కాటిపెల్లి రాజు తనకు గత కొన్ని ఏళ్లుగా సుపరిచితుడని, రాజు కుమారుడు సృష్టిసాయి చిన్న వయస్సులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వైఫైతో జాతీయ జెండా ఎగరవేయడం గర్వించదగిన విషయమని అన్నారు. సృష్టి సాయి వంటి విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని, చిన్న



ఆలోచనలే పెద్ద ఆవిష్కరణ లకు నాంది పలుకుతాయని, శాస్త్రవేత్తల వినూత్న ఆలోచనా విధానాన్ని ఆదర్శం గా తీసుకుని ముందుకు సాగే విద్యార్థులే దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులుగా నిలుస్తా రని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతకు సరైన ప్రోత్సాహం లభిస్తే భవిష్యత్తు లో మరెన్నో గొప్ప ఆవిష్కరణ లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుంద న్నారు. విద్యార్థి సృష్టిసాయి ప్రతిభను కొనియా డుతూ, భవిష్యత్తులో మరిన్ని వినూత్న ఆవిష్కరణలు చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సృష్టి సాయి వినూత్న ఆవిష్కరణలకు తన వంతు ఆర్థిక సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వినూత్న ఆవిష్కరణలు చేస్తున్న సృష్టి సాయి మాట్లాడుతూ.“శాస్త్రవేత్తలు కొత్త ఆవిష్కరణలు చేయడానికి సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు వెతుకుతారు. నేను కూడా రైతులకు, సమాజానికి, దేశానికి ఉపయోగపడే ఆలోచనలు చేయాలని కోరుకుంటున్నాను.ప్రయోగాలు చేయడం అంటే నాకు చాలా ఇష్టం. అందుకోసమే నేను ఏఐని నేర్చుకున్నాను. ముఖ్యంగా కోడింగ్ పై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాను నా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఏఐ నిర్వాహకులు గంప నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్, అంజిరెడ్డి, కిరణ్ సహకారంతో భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేయాలనేదే నా “లక్ష్యం“ అని తెలిపాడు.

సర్వాయి పాపన్న ఆశయాలు స్ఫూర్తిదాయకం

నివాళులు అర్పించిన బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



బహుజన వీరుడు, చారిత్రక పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం జమ్మికుంట పట్టణంలో బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నాటి పాలకుల నిరంకుశత్వాన్ని ఎదిరించి అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ధీశాలి సర్వాయి పాపన్న అని కొనియాడారు. సమాజ హితం కోసం ఆయన చూపిన ధైర్యం, నాయకత్వ పటిమ నేటి యువతరానికి నిరంతరం ఆదర్శనీయమని పేర్కొన్నారు. పాపన్న ఆశయాల సాధనకు బిజెపి కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, నాయకులు కనుమల గణపతి, గుర్రం పరశురామ్ గౌడ్, కైలాసకోటి గణేష్, గర్రెపల్లి నిరుపమ, ఆడవాళ్ళ శ్రీధర్, కేశ స్వరూప, ఎదలాపురం అశోక్, గిరవైన విజేందర్, పంజాల అనిల్ గౌడ్, గుత్తికొండ రాంబాబు, రమేష్ గౌడ్, ఆకారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

సర్పంచ్ కస్తూరి, అకినపల్లి శిరీష

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



“సర్దార్ సర్వాయి పాపన్న కులవృత్తిని గౌరవిస్తూనే, సమాజ రక్షణ కోసం కల్లాపి కత్తిని ఖడ్గంగా మార్చిన ధీరుడు“ అని సర్పంచ్ కస్తూరి, అకినపల్లి శిరీష లు అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గౌడసంఘం నాయకుడు గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ కస్తూరి, శిరీష పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ..పాపన్న ఆశయాలు,పోరాటస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.త్వరలోనే చెల్పూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించుకోవాలని,ఇందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పంజాల వెంకన్న గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, గౌడ సంఘ ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న 376వ జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ పోరాటయోధుడు, స్వర్గీయ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో గౌడ సంఘం బిసి జేఏసీ, బిసి ఆజాది ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల సర్వాయి పాపన్న విగ్రహానికి గౌడ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న తెలంగాణ ఖ్యాతిని కీర్తిని ప్రపంచానికి ఏ విధంగా తెలియజేశారు. సర్వాయి పాపన్న చరిత్రను మరింత వెలుగులోకి తీసుకొని రావడానికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు శ్రీపతి కుమార్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, న్యాయవాది ముక్కెర రాజు గౌడ్, చందుపట్ల జనార్ధన్, చీకట్ల సమ్మయ్య, పంజాల నాగరాజు, పాక సతీష్, కొత్తూరు రమేష్, సందెల వెంకన్న, రఘు చారి, ఇలాసాగరపు వీరస్వామి, దేవస్థానం ప్రదర్శిని, చిలకమారి శ్రీనివాస్, శ్రీధర్, సమ్మయ్య, సారయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీలను అడ్డుకొని... బైఠాయించి... ధర్నాకు దిగిన పోతిరెడ్డిపల్లి గ్రామస్థులు

వీణవంక, ప్రభాతవార్త:



ఇసుక లారీల రవాణా ద్వారా పోతిరెడ్డి పల్లి నుండి రెడ్డిపల్లికి వెళ్ళే రోడ్డు పూర్తి ధ్వంసమై నందున, వెంటనే అధికారులు మరమ్మతులు చేసేదాక లారీల రవాణా జరుగనివ్వమని మంగళవారం మండలము లోని పోతిరెడ్డిపల్లి ఇసుకరీచ్ వద్ద లారీలను అడ్డుకొని బైఠాయించి, ధర్నాకు దిగారు.వీణవంక మండలము పోతిరెడ్డి పల్లి మానేరుకు 2023 లో ఇసుక రీచ్ మంజూరు కావడం జరిగింది. ఆనాటి నుండి పోతిరెడ్డి పల్లి నుండి రెడ్డిపల్లి మార్గం ద్వారా నిత్యం వంద నుండి రెండు వందల లారీలు ఇసుక లోడుతో రవాణా జరుగుతునందన్నారు.దీంతో ఆ మార్గం రోడ్డు పూర్తిగా ధ్వసంకావడం తో ద్విచక్రవాహన దారులు వెళ్లాలంటే ప్రమాదాలు జరుగుతా యని జంకిపోతున్నారని వారు అంటున్నారు. ఆ రోడ్డు ద్వారా వాహన దారులు వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ఆరోపించారు.కొద్ది నెలల నుండి ఆ అనేక మంది ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురయ్యారని, రోడ్డు మరమ్మతులు పూర్తయ్యేవరకు లారీల ద్వారా రవాణాను కొనసాగనివ్వమని గ్రామస్థులు క్వారీ యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల అనూష సతీష్, ఉప సర్పంచ్ రాపర్తి సంధ్య,మాజీ సర్పంచ్ మధుకర్,తాళ్ళపల్లి రాజు,రాపర్తి కొండాలు,చేపూరి రాజు,పంజాల రవి,దుర్గం బిక్షపతి తో పాటు ముప్పది పాల్గొన్నారు.

మెట్‌పల్లి డివిజన్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు,మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్ ప్రభాతవార్త:

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మెట్‌పల్లి డివిజన్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహానికి టీపీసీసీ సీనియర్ నేత జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిం దన్నారు.ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, స్థానిక



ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గౌడ కులస్తులు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి సదన్ ఆశ్రమానికి టెలివిజన్ వితరణ

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణములోని మారుతి నగర్ లో గల శ్రీ సత్య సాయి సదన్ ఆశ్రమానికి, దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి క్రమంలో భాగంగా, ఎన్నో వస్తువులను వితరణ చేస్తూ, చేయిస్తూ వస్తున్న జడల భాస్కర రావు అమెరికాలో ఉన్న తన సహోదరుడు జడల రవికుమార్, శ్రీ రేఖ పుణ్య దంపతుల ఆర్థిక సహకారంతో మంగళవారం సాయి సదన్ ఆశ్రమానికి 75 వేల రూపాయల విలువగల టెలివిజన్ ను వితరణ చేశారు. దివ్యాంగ విద్యార్థుల మనోవికాసానికి, వారి ఆనందానికి, వారి సంతోషానికి ఈ టెలివిజన్ ఎంతగానో ఉపయోగపడుతుందని, జడల వారి సహకారం మరువలేనిదని, ఎన్నో సహాయ, సహకారాలు అందిస్తూ వస్తున్న శ్రీ జడల వారి కుటుంబ సభ్యులందరికీ పేరు, పేరునా మా మానసిక దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రుల సంఘం తరఫున, హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ సిబ్బంది జడల భాస్కర్ రావును సన్మానించినారు. ఆశ్రమంలో కొత్తగా నిర్మాణం అవుతున్న శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని పరిశీలించి, పరమశివుని వద్ద నందీశ్వరుని వద్ద జడల భాస్కరరావు పూజ నిర్వహించారు.

ఫర్నిచర్ షాప్ గోదాంలో అగ్ని ప్రమాదం : మంటల్లో ఒకరు సజీవ దహనం

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:





సిరిసిల్ల పట్టణం పెద్దూరు సమీపంలోని ఫర్నిచర్ షాప్ గోదాంలో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గోదాం లో పనిచేసే ఇతర రాష్ట్ర కూలి మంటల్లో ఒకరు సజీవ దహనం అయ్యారు . గోదాంలో నలుగురు కూలీలకు ముగ్గురు కూలీలు బయటకు ప్రాణాలతో వచ్చారు. మహమ్మద్ ఇస్లాం అనే కూలి మంటల్లో చిక్కుకొని సజీవ దహనం అయ్యారని తెలిపారు. అగ్నిమాపక ఇబ్బందికి సమాచారం అందగానే మూడు ఫైర్ ఇంజన్లతో మంటల్ని అదుపులోకి తీసుకువచ్చారు . గోదాంలోని సామాను పూర్తిగా కాలిపోవడంతో భారీ నష్టం జరిగిందని షాప్ యజమాని తెలిపారు . పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల గౌడ సంఘం అధ్యక్షులు చేరాల వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజా హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. వారి ఆశయాలతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వాభిమానం, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు పాపగారి వెంకటస్వామి గౌడ్, బంగ్లా రాజు గౌడ్, చేరాల రాజాగౌడ్, లక్ష్మీపురం రాజు గౌడ్, పాప గారి యాదగిరి గౌడ్, లక్ష్మీపురం ప్రకాష్ గౌడ్, పాపగారి రాజు గౌడ్, పాప గారి శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి అంజా గౌడ్, కోల నాంపల్లి గౌడ్, చేరాల రాజు, గుర్రం రాజు గౌడ్, చేరాల అరవింద్ గౌడ్, గుర్రం నాగరాజ్ గౌడ్, లింగంపల్లి పరశురాములు, గొల్లపల్లి నాగరాజు గౌడ్, సాయబుగారి స్వామి, శ్రీనివాస్ గౌడ్, చందు గౌడ్, నారాయణ గారి అరుణ్ గౌడ్, గడ్డమీద స్వామి గౌడ్ లతో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాదులో తలపెట్టిన పాపన్న విగ్రహావిష్కరణకు పలువురు గౌడ సంఘం సభ్యులు తరలి వెళ్లారు.

కేటీఆర్‌కు జ్ఞానోదయం కలగాలని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ వినతి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్యే కేటీఆర్ సిరిసిల్ల ప్రజలకు అందుబాటులో ఉండాలని బీజేపీ పట్టణ శాఖ డిమాండ్ చేసింది. ఆయనకు జ్ఞానోదయం కలగాలని కోరుతూ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.వారానికి రెండు రోజులు సిరిసిల్లలోనే బస చేస్తానని చెప్పిన కేటీఆర్, గెలిచాక ఆ మాట విస్మరించారని విమర్శించారు. నియోజకవర్గంలో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని వినియోగించకుండా ఫామ్‌హౌస్‌లకే పరిమితమయ్యారని ఆరోపించారు. స్థానిక సమస్యలను గాలికొదిలేశారని, మున్సిపల్ పరిధిలోని అక్రమాలపై సకాలంలో స్పందించి ఉంటే ఇటీవల జరిగిన వెంకటేష్ హత్య జరిగేది కాదన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ తన వైఖరి మార్చుకొని, నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ స్థానిక, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

వేడుకలుచొప్పదండి,ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర మల్లేశం, యువజన సంఘం అధ్యక్షులు బొడిగె సాయి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, సమానత్వం కోసం నిలబడిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.బహుజన నాయకుడు పాపన్న గౌడ్ ధైర్య సాహసాలు నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తైక్వాండో పోటీల్లో రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పట్టణానికి చెందిన బుర్ర శివశంకర్ గౌడ్, భూసారపు వెంకటేష్ గౌడ్, భూసారపు మహేష్ గౌడ్ లకు గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానసగంగయ్య గౌడ్, కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, సర్పంచులు బంధారపు అజయ్ గౌడ్, వడ్లకొండ కొమురయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల రవి, కొండ శ్రీనివాస్, బొడిగె రాజేశం నాయకులు మునిగాల సుధాకర్, గుర్రం రమేష్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్, ఆరెల్లి తిరుపతి గౌడ్, బొడిగె వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అజయ్ గౌడ్, సురేష్ గౌడ్, పట్టణ సంఘం డైరెక్టర్లు బూరుగు కుమార్ స్వామి, కోటగిరి తిరుపతి, పూదరి శ్రీనివాస్, బొడిగ శ్రీనివాస్, బుర్ర మల్లేశం, బట్టు రాజు, బుర్ర కుమార్, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆగని యూరియా బ్లాక్ దందా

అధికారుల తనిఖీల తదుపరి ఆగని అమ్మకాలు

బుకింగ్ లేకుండానే యూరియా విక్రయాలు..

చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మండలములో యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎలాంటి బుకింగ్ లేకుండా ఓ ఫర్టిలైజర్ నిర్వాహకుడు మాత్రం యూరియా బ్లాక్ దందా చేస్తున్నాడని సమాచారం.ముస్తాబాద్ మండలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే షాపు యజమాని బస్తాలను బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఒక్కో బస్తాను అధిక ధరకు విక్రయిస్తూ అదనంగా వసూలు చేస్తూ అందిన కాడికిదండు కుంటున్నాడు. అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ కూడా ఫర్టిలైజర్ నిర్వాహకుల ఆగాడలు మాత్రం ఆగడం లేదు. బుకింగ్ లేకుండానే ఉదయం రైతులకు యూరియాను విక్రయించి అదే యూరియాను సాయంత్రం వెనక్కి తీసుకోవడం పై రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారు లు తనిఖీలు చేసిన తర్వాత కూడా ఈ వ్యవహారం కొనసాగు తుండటంపై రైతులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉదయం విక్రయించిన యూరియా బస్తాలను రాత్రికి ఎందుకు వెనక్కి తీసుకుంటున్నారు? దీని వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.యాప్‌లో యూరియా దొరకక రైతులు ఆందోళన చెందుతుంటే మరోవైపు బుకింగ్ లేకుండానే యూరియా విక్రయాలు,అదనపు ధరకు బ్లాక్‌లో అమ్మకాలు జరుగుతున్నాయంటూ రైతులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి,వాస్తవాలను తేల్చడంతో పాటు అక్రమాలకు పాల్పడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

దగ్ధమైన ఫర్నిచర్ షాప్ గోదామని పరిశీలించిన

బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలో అగ్ని ప్రమాదానికి గురైన ఫర్నిచర్ షాప్ గోదాం ను బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి ప్రమాదంలో మరణించిన వారి వివరాలను తెలుసుకున్నారు.షాప్ యజమాని అడ్డగట్ల దేవదాస్ ను పరామర్శించారు. వీరి వెంట అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి , కౌన్సిలర్ బూర బాలు,మాజీ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, కొండ శంకర్ తదితరులు ఉన్నారు.

సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా మామిడి రాజు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులుగా మామిడి రాజు మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షములో క్యాంపు కార్యాలయములో ఆయా గ్రామాల కాంగ్రెస్ సర్పంచు లు పాల్గొని రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇల్లంతకుంటకు చెందిన సర్పంచ్ రాజు మాట్లాడుతూ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు. సర్పంచుల సమన్వయముతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో సర్పంచులు సమావేశమై గ్రామాల్లో ఉన్న సమస్యలు, చెప్పాట్టాల్సిన అభివృద్ధి పనుల గూర్చి,చేపట్టిన కార్యక్రమాల గూర్చి చర్చించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,ఇల్లంతకుంట పిఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

చీడ పీడల నివారణపై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



పత్తిలో వివిధ రకాల చీడ పీడలు వాటి నివారణ పై యూపిఎల్ కంపనీ అధ్వర్యంలో మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని గాలిపెల్లి గ్రామంలో పోత్తూరు, నర్సక్కపేట, జవారిపేట,తాల్లపెల్లి,పత్తికుంటపల్లి,వంతడుపుల,రహీంఖాన్‌పేట గ్రామ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.యు పి ఎల్ కంపనీ ప్రతినిధులు అన్ని రకాల మందులపై అవగాహన కల్పించారు.అనంతరం గులాబీ రంగు పురుగు నివారణ మందు లార్వీరాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర వుడప, బ్రహ్మారెడ్డి, రంజిత్ రెడ్డి,అశోక్,విష్ణు రావు,గుంటీ మహేష్ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భూసార పరీక్షలపై శిక్షణ

చొప్పదండి,ప్రభాతవార్త:

వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు చొప్పదండి వ్యవసాయ అధికారి మమత, భూసార వ్యవసాయ పరీక్షా కేంద్రం వ్యవసాయ అధికారి అనూష లు పి ఎం ఆర్ కె వి వై పథకంలో భాగంగా శిక్షణ శిబిరం నిర్వహించి పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సుధాకర్, సైన్స్ ఉపాధ్యాయులు మంజూరు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీ ఆయనకు పంచప్రాణాలు : సృజనాత్మక ఫోటోలు తీయడంలో దిట్ట

- జాతీయస్థాయి అవార్డు గ్రహీత మండలోజు శ్రీనివాస్
- నేడు 187వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం

మల్యాల ,ప్రభాతవార్త;





ఫోటోగ్రఫీ రంగం లో ఐదు దశాబ్దాలుగా కొనసాగుతూ,ఎన్నో జాతీయ,రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన మల్యాల మండల కేంద్రానికి చెందిన మండలోజు శ్రీనివాస్ తన కెమరా లో ఎన్నో సామాజిక జీవన శైలి పై ఛాయ చిత్రాలు తీసి ఫోటో గ్రపీ లో తనదైన శైలి లో తీసుకెళ్తున్నారు,1979 లో కెమెరా చేత పట్టిన శ్రీనివాస్ జీవనోపాధికై స్టూడియో నిర్వహిస్తూ, మరోవైపు కళాత్మక ఫోటోలను తన కెమెరాలో బంధించడం ఆయన హాబీగా మారింది, శ్రీనివాస్ తీసిన వేలాది పిక్టోరియల్ ఫోటోలకు జిల్లా నుండి మొదలుకొని జాతీయస్థాయి వరకు జరిగిన ఎన్నో ఫోటోఆర్ట్ కాంపిటీషన్లో ఆయన తీసిన ఫోటోలకు ఎంపిక కాగా, అవార్డులతోపాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు, సామాజిక జీవన విధానం, అవుట్ డోర్ లో వేలాదిగా సహజ చిత్రాలను తీసి ఆ ఫోటోలకు జీవంపోసి తన ప్రతిభ ప్రదర్శించడం ఆయనకు మామూలే, కళాత్మక ఫోటోలను తీయడం, నలుపు తెలుపు ఫోటోలతో పాటు కలర్ యుగంలో సహజ చిత్రాలను తీయడం లో అత్యంత ప్రతిభ కలిగిన శ్రీనివాస్ గత ఏడాది ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డుతో బంగారు పతకం కూడా సాధించారు, ఫోటోగ్రఫీ పై దశాబ్దాలుగా కొనసాతూ రియాల్టీకి నిదర్శనంగా ఉత్తమ ఛాయాచిత్రాలు తీసి ప్రశంసలు పొందుతున్నాడు, అంతేకాకుండా, శ్రీనివాస్ పిక్టోరియల్, నేచురల్, మోడలింగ్ ఫోటోలు తీయగా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో ఎంపికయ్యాయి, ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన శ్రీనివాస్ ప్రతిభకుపలువురు ప్రశంసిస్తున్నారు,



గొర్లకాపరుల సమస్యల పరిష్కారానికే మండలాల పర్యటన

- గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలోని ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం గ్రామాల అధ్యక్షులు సహకార సంఘం డైరెక్టర్ దాడి సదయ్య అధ్యక్షతన చొప్పదండి పశు వైద్య శాలలో నూతనంగా ఎన్నికైన కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ పాలక వర్గాన్ని ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో గొర్ల కాపరుల సమస్యలు తెలుసుకోవడానికి ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు. సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారి సలహాలు సూచనలు స్వీకరించి తదనుగుణంగా సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పాలక వర్గం ఏకగ్రీవానికి సహకరించిన గ్రామల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చొప్పదండి గ్రామ



అధ్యక్షులు గుంటి మల్లన్న ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్ లు అగిత రవిందర్, కాల్వ సురేష్ యాదవ్, బండి మల్లయ్య యాదవ్, చౌటపల్లి రంజిత్ యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్ అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షులు రాపెల్లి అయిలయ్య యాదవ్, పశు వైద్య సిబ్బంది డాక్టర్ జోష్నా రామకృష్ణ, ఏం శ్రీనివాస్, గ్రామ సహకార సంఘాల అధ్యక్షులు పానుగంటి ఆగయ్య యాదవ్, ఆవుల రాజయ్య యాదవ్ , అమరగొండ గంగయ్య కురుమ ,సందవేని తిరుపతి యాదవ్ , మెండ నర్సయ్య , దాడి అంజయ్య,మెండ లచ్చయ్య, దాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళకు ఆర్థిక సహాయం అందజేత

మరోసారి మానవత్వాన్ని నిరూపించుకున్న తూడి లచ్చన్న

బోయిన్ పల్లి, ప్రభాత వార్త :



బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఇలుగునూరి శంకరమ్మ కి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సామాజిక వేత్త తూడి లచ్చన్న మానవతా దృక్పథంతో స్పందించి 10,000 ఆర్థిక సహాయం అందించారు.ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, తన వంతు సహాయం అందించిన తూడి లచ్చన్న కి మల్కాపూర్ గ్రామ ప్రజల తరఫున, శంకరమ్మ కుటుంబ సభ్యుల ధన్యాదాలు తెలియజేశారు.

జలసిరి పనులను వేగవంతం చేయాలి

ఎస్ఆర్డిఎస్ సెక్రెటరీ మోర శ్రీనివాస్

చందుర్తి. అగస్టు 18 :ప్రభాతవార్త



జలసిరి పనులను వేగవంతం చేయాలని సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సర్వీసెస్ మెంబర్ సెక్రటరీ (ఎస్ఆర్డిఎస్) మోర శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలంలోని సనుగుల, దేవుని తాండ గ్రామపంచాయతీలలో చేపట్టిన జలసిరి పనులను రైతు పొలాలలో పంట కుంటలు, ఫారం పాండ్, బోర్వెల్ రీఛార్జ్ పిట్, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు పనులను సంబదిత అధికారులతో శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జలసిరి పనులతో కలిగే ఉపయోగాల గురించి సంబంధిత రైతులకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ చేసుకొని పంట పండించ కోవడం, చేపల పెంపకం, భూగర్భ జలాల పెంపుదల వంటివి రైతులు అన్ని విధాలుగా లబ్ధి పొందవచ్చాన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ లక్ష్మీ నారాయణ, డీపీవో జయశీల, ఏపీడి నర్సింహులు, ఎంపీడీఓ రాధ, సనుగుల దేవుని తాండ సర్పంచ్ లు బోడిగే లావణ్య, మోహన్, విబిజి రామ్ జి, ఏపీఓ రాజయ్య, టిఎఎస్, పిఎస్, ఎస్ఏ, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కై తరలి వెళ్లిన గౌడ సంఘ నాయకులు

చొప్పదండి,ప్రభాతవార్త:



బహుజన నాయకుడు గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద జరిగే సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమనికి మంగళవారం చొప్పదండి మండల గౌడ కుల సంఘ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తెచ్చుకొని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పైన విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. హైదరాబాద్ తరలివెళ్లిన నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, ము నిగాల సుధాకర్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, బొడగె వెంకటేష్ గౌడ్, పంతంగి ప్రభాకర్, ఆకుల భూమయ్య, మునిగాల అంజయ్య, బొడిగె రాజేశం, గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్, బొడిగె రాజా గౌడ్, కొండ శ్రీనివాస్, ఆకుల లింగయ్య తదితరులు వెళ్లారు.

సన్న రకం వరి విత్తనాల ఆన్లైన్ నమోదు చేసుకుంటెనే బోనస్

మల్యాల, ప్రభాతవార్త

రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ లో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న 7 రకాల సన్న వరి సాగు చేయాలని, సాగు చేసే విత్తనాలకు సంబంధించిన రైతు వివరాలను సంబంధిత కొనుగోలు కేంద్రం డీలర్ వద్ద ఆన్లైన్ నమోదు చేసుకోవాలని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, ఏడు సన్న రకాలైన బిపిటి 5204 (సాంబ మసూరి), ఆర్ ఎన్ ఆర్ 1548 (తెలంగాణ సోనా), కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం 7715, డబ్ల్యూ జి ఎల్ ఫోర్ ఫోర్ (సిద్ధి) హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ విత్తనాలను కొనుగోలు చేసే రైతులు తప్పకుండా తమ పట్టాదారు పాసుపుస్తకం, రైతు ఫోన్ నెంబర్ వివరాలను డీలర్ వద్ద ఆన్లైన్ నమోదు చేసుకోవాలని అన్నారు, ఒకవేళ రైతులు పైన పేర్కొన్న ఏడు రకాల విత్తనాలు సొంత విత్తనాలు అయితే లేదా వివిధ ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన స్థానాల్లో కొనుగోలు చేసిన ఎడల రైతులు స్వీయ ధృవీకరణ పత్రం పూర్తిచేసి సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి అందజేయాలన్నారు, రైతులు ఏ రకం విత్తనాలు వేసింది వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయకుంటే ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహక బోనస్ కుఅర్హులు కారని, రైతులు తప్పనిసరిగా విత్తనాల రకం ఆన్లైన్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు,

మల్యాల లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద మంగళవారం గీత కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మల్యాల గీతా కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, గీత కార్మిక సంఘం నాయకులు యాగండ్ల రాజా గౌడ్ కర్బుజా శ్రీనివాస్ గౌడ్, బా వు సంతోష్ ,కాళికంటి రాకేష్ ,సుమన్ ,శేఖర్, పరుశరామ్ తోపాటు పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

ఓబులాపూర్ లో పేకాట శిబిరంపై పోలీసుల దాడి

మల్యాల , ప్రభాతవార్త

మల్యాల మండలం, ఓబులాపూర్ గ్రామంలో మంగళవారం సాయంత్రం మల్యాల ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు, ఈ సందర్భంగాగ్రామానికి చెందిన 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ, 6,780 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు, పేకాట నిర్వహించి జూదం లో పాల్గొనడం చట్టరీత్యా నేరమని, పేకాటకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందుకు పాల్పడే వారిపై పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఎస్ఐ సందీప్ కోరారు,